


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదివారం 20 జూలై 2025

# వైఎస్ఆర్ కడప

పేజీలు - 10


## అభివృద్ధి బాటలో ...

# ఆంధ్ర రాష్ట్రం

**ప్రతి ఇంటికి సంక్షేమం - ప్రతి ముఖంలో చిరునవ్వే చంద్రన్న ఆశయం..**

**సుపరిపాలన తొలి అడుగు గణేష్ పురం లో - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి..**



వల్లూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం భాగంగా వల్లూరు మండల పరిధిలో గణేష్ పురం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలును పరిశీలించిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఎమ్మెల్యే గ్రామస్తులతో ముఖాముఖీగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మళ్ళీ సంక్షేమ రాజ్యం నెలకొన్నదన్నారు, ప్రతి ఒక్కరికి పథకాలు అందేలా అవి నేరుగా లబ్ధిదారులకు చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు, ఇంటింటికీ వెలుగు ప్రతి మనిషికి నూతన ఆశలు అనే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తోందని, ఇది కేవలం మాటల్లో కాదు, వాస్తవాల్లోనూ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు, పింఛన్లు, రేషన్, తల్లికి వందనం, వైద్యసేవలు మొదలైన అన్ని రంగాల్లోనూ చంద్రబాబు నాయకత్వం క్రొత్త జోష్ తీసుకొచ్చిందన్నారు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ..మిగతా 2పేజీలో

## భార్యను చంపి పోలీసులకు

# లొంగిపోయిన భర్త



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండలం చియ్యపాడు గ్రామంలో భార్యను హత్యచేసి పోలీసులకు లొంగిపోయిన భర్త గోపాల్, పెద్దచియ్యపాడు గ్రామానికి చెందిన నల్లబోతుల గోపాల్ (40) ప్రైవేట్ బస్సు డ్రైవర్‌గా పనిచేతున్నాడు,గత కొంతకాలంగా భార్య సుజాత అక్రమ ..మిగతా 2పేజీలో

## సహకార సంఘాలు

# బలోపేతం

**అటహాసంగా లేబాక నాగేశ్వర రెడ్డి ప్రమాణ స్వీకారం..**

6లో






# ఫ్యాన్ తిరుగుతోంది

# గాలి రాలే!

**వైసీపీ నేతలు బిజీబిజీ..**

**కానీ,.. లేదుగా మైలేజీ**

**ప్రజాభాగస్వామ్యం లేకుండానే కార్యక్రమాలు**

**బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీతో ప్రజల్లోకి వెళ్ళాలని ఆదేశించిన అధినేత వైయస్.జగన్**

**ఇంటింటికి తిరగని వైసీపీ నేతలు**

**కళ్యాణ మండపాల్లో కార్యక్రమం ముగింపు**

**అధికార పార్టీని ధీటుగా ఎదుర్కొనేందు వ్యూహం లేదు.. అమలు లేదు**

**తద్వారా వైసీపీ అధిష్టానం ఆశించిన ఫలితం శూన్యం..**

**జిల్లా కీలక నేతలందరిదీ అదే తీరు**

కడప బ్యూరో - మేజర్‌న్యూస్

**ఫ్యాన్ గిరాగిరా తిరుగుతోంది. కానీ గాలి రావడం లేదు. జిల్లాలో వైసీపీ నేతల తీరు అలాగే ఉంది. సమావేశాలు.. ర్యాలీలు.. ధర్నాలు.. భేటీలతో నేతలు బిజీగా కనిపిస్తున్నారు. కానీ, ఎందుకో పార్టీకి అనుకున్న మైలేజీ రావడం లేదు. జిల్లా కేంద్రం మొదలు అన్ని నియోజక వర్గాల్లోనూ ఇదే పరిస్థితి. ప్రస్తుతం అధినేత వైయస్.జగన్ ఆదేశాలతో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆపార్టీ నేతలు నిర్వహిస్తున్నారు. ఇందులో ఆయా నియోజక వర్గాల నేతలు పాల్గొంటున్నా చిత్తశుద్ధి లోపం స్పష్టంగా కనిపిస్తోంది. ఇంటింటి ప్రచారానికి స్వస్తి చెప్పి మొక్కుబడిగా కళ్యాణ మండపాల్లో ముగించి మమ అనిపించాలనే ఆలోచనతోనే కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. కీలక నేతలందరిదీ అదేదారి. అధికారపార్టీ నేతలను ఎదుర్కొనేందుకు పక్కా వ్యూహం లేదు.. అమలు లేదు. ఉదాహరణకు కడప, మైదుకూరు వంటి నియోజక వర్గల్లో ఈ పరిస్థితి స్పష్టంగా కనిపిస్తోంది. కీలకమైన కడప కార్పొరేషన్ వైసీపీ పాలకవర్గం చాపా చుట్టేసిందా? అనే అనుమానం కలుగుతోంది. మైదుకూరులో టీడీపీ కౌన్సిలర్లకు మద్దతిస్తామని మాజీ ఎమ్మెల్యే ప్రకటించడం ఎంతవరకు రాజకీయ ఎత్తుగడో ఆలోచించాలి.**

మైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి సొంత జిల్లా కడప. ఇక్కడ వైసీపీ ఉనికి చాటుకునేందుకు పెద్దగా ఇబ్బంది పడాల్సిన అవసరం లేదు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా గత ఎన్నికల ఫలితాల అనంతరం ఇప్పుడిప్పుడే ఆపార్టీ శ్రేణులు బయట అడుగుపెడుతున్నాయి. మిగతా 2పేజీలో

## ప్రజా సమస్యల పరిష్కారమే

# ధ్యేయంగా పనిచేస్తా

**ప్రజా దర్బార్లో ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి**



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపేటందుకే కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, పులివెందులలోని ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం ..మిగతా 2పేజీలో

## ఎమ్మెల్యేవి ఒట్టి మాటలే..

# అభివృద్ధి లేదు



8లో

# ఫ్యాన్ తిరుగుతోంది.. గాలి రాలే!

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

(మొదటి పేజీ తరువాయి)

తన నివాసం వద్దకు వచ్చిన ప్రజలను పలువురిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకుంటూ కొన్నింటి సమస్యలను సత్వరమే ఫోన్ ద్వారా పరిష్కార మార్గాన్ని చూపుతూ మరి కొన్నింటిని సంబంధిత అధికారులకు సిఫారసు చేసి పరిష్కార మార్గాన్ని చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని, చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేర్చుకుంటూ వస్తున్నారని, గత ప్రభుత్వంలో నిలిచిపోయినటువంటి అభివృద్ధి పనులను కూడా పూర్తి చేసే దిశగా అడుగులు వేస్తున్నారని, రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్ కు బ్రహ్మరథం పట్టడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి తాళ్లపల్లి వెంకటేశ్వర్ రెడ్డి జ్ఞానేశ్వర్ నాయుడు టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్ష పై ప్రజలకు అవగాహన కల్పించాలి



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** అడిషనల్ డైరెక్టరు , స్టేట్ నోడల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగరాజు అధ్యక్షతన శనివారం జిల్లాలోని డిప్యూటీ హెచ్.ఈ.ఓ లకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డేకాయ్ ఆపరేషన్లకు సంబంధించిన సమావేశం నిర్వహించారు. పి.హెచ్.సి నందు ఒకటి అంతకంటే ఎక్కువ ఆడపిల్లలు కలిగిన గర్భవతులకు, వారి బంధువులకు ఆడపిల్ల పై ఉన్న లింగ వివక్షత గురించి,పిసిపిఎన్డిటి చట్టం గురించి అవగాహన కల్పించాలన్నారు. స్కానింగ్ సెంటర్ లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు ఆధారాలు దొరికినచో అట్టి స్కాన్ సెంటర్ ను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.పిసిపిఎన్డీటి యాక్ట్ ప్రకారము చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా మాస్ మీడియా అధికారి డి. భారతి జిల్లాలో లింగ నిష్పత్తి తక్కువగా ఉన్నందువలన జిల్లాలోని ప్రతి స్కాన్ సెంటర్స్ నందు డేకాయ్ ఆపరేషన్లు చేయుటకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమములో డిప్యూటీ డెమో రమణమ్మ , జిల్లాలోని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు లు పాల్గొన్నారు

## వై.వీ.యూ.లో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి నెలా మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ (ఎస్ఏఎస్ఏ)గా అన్ని ప్రాంగణాలను శుభ్రంగా ఉంచడంలో భాగంగా విశ్వవిద్యాలయంలోని అన్ని శాఖల విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు శ్రమదానం, మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఏఎస్ఏ నోడల్ ఆఫీసర్ డాక్టర్ కె. లలిత, ఎన్.ఎస్.ఎస్. విశ్వవిద్యాలయ సమన్వయకర్త డాక్టర్ వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ దఫా "స్వచ్ఛ ఆంధ్ర కార్యకలాపాలు" (ప్లాస్టిక్ కాలుష్యాన్ని లేకుండా చేయడం) థీమ్ గా నిర్ణయించిందని తెలిపారు. విశ్వవిద్యాలయ పరిసరాలతో పాటు, మీరు ఉంటున్న గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలని మేనేజ్మెంట్ కామర్స్ విభాగ డీన్ ప్రొఫెసర్ వై సుబ్బరాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ ఎస్ఎస్ పి ఓ.లు డాక్టర్ కే శ్రీనివాసరావు, డాక్టర్ సునీత, డాక్టర్ వర ప్రభాకర్, విశ్వవిద్యాలయ పబ్లిక్ రిలేషన్ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి సరిత , వాలంటీర్లు అధ్యాపకులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకోవడంతో ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ అధినేత జగన్ రంగంలోకి వచ్చారు. మీడియా సమావేశాలు, జిల్లాల పర్యనలతో పార్టీ శ్రేణుల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతున్నారు. ప్రభుత్వ విధానాలను ఎంగడుతున్నారు. ఆందోళన కార్యాక్రమాలతో ప్రజల్లోకి వెళ్తున్నారు. కేసులు.. దాడులు.. అరెస్టుల భయంతో కొంత మంది నేతలు కాస్త వెనకడుగు వేస్తున్నా మెజారిటీ కార్యకర్తలు, నేతలు మాత్రం అధిష్టానం సూచనలకు అనుగుణంగానే నడుచుకుంటున్నారు. కొన్ని జిల్లాల్లో అధికారపార్టీ నేతలపై వైసీపీ నేతలు ఆధిపత్యం చెలాయిస్తుండగా మరికొన్ని చోట్ల మాత్రం నేతల్లో వేగం మందగించింది. కడప జిల్లాలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. వైయస్.జగన్ పులివెందుల నుంచి ప్రాతినిధ్యం వహిస్తుండగా, బద్వేల్‌లో వైసీపీ నుంచి డాక్టర్ దాసరి సుధా ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక కడప ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి ఉండనే ఉన్నారు. ఇక కడప, కమలాపురం, ప్రొద్దుటూరు, మైదుకూరు, జమ్మలమడుగు నియోజక వర్గాల్లో మాజీ ఎమ్మెల్యేలు, ముగ్గురు ఎమ్మెల్సీలు, కడప నగర మేయర్ కొనసాగుతున్నారు. వీరంతా యాక్టివ్‌గానే ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. శ్రేణులకు అందుబాటులోనూ ఉన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో ర్యాలీలు, ధర్నాలు నిర్వహించారు. ఇందులో ముఖ్యనేతలందరూ కనిపించారు. కానీ.. ఎందుకో జిల్లా వైసీపీ ముఖచిత్రంలో ఉత్సాహం కనిపించడం లేదు. ఆపార్టీ నేతలు తప్పదన్నట్లు కార్యక్రమాలను ముగిస్తున్నారు తప్ప వాటిని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళలేకున్నారు. వైసీపీ కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయలేకపోతున్నారు. మీటింగ్ హాల్‌లో కళ్యాణ మండపాల్లో సమావేశం ఏర్పాటు చేసి కార్యకర్తలతో చప్పట్లు కొట్టించుకుని మమ అనిపిస్తున్నారు. దీంతో వైసీపీ గత ఐదునెలలుగా చేపట్టిన ఆందోళనలు కూడా ప్రజలకు చేరలేదనే చెప్పాలి. బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైసీపీ అధిష్టానం రూపొందించింది. ప్రజల్లోకి వెళ్ళి ప్రభుత్వం ఇచ్చిన హామీలు, బాబు చేస్తున్న మోసాలను వివరించాలని పార్టీ శ్రేణులకు అధినేత జగన్ స్పష్టత నిచ్చారు. కానీ వైసీపీ నేతలెవరు గ్రామాల బాటపట్టలేదు. ఇంటింటికి తిరిగి ప్రజల్లోకి వెళ్లలేదు. కేవలం కార్యకర్తలతో సమావేశాలకే పరిమితమయ్యారు. ఫలితంగా వైసీపీ అధిష్టానం ఆశించిన ఫలితాలు రావడం లేదు. కడప నగరంలో కూడా డోర్‌టుడోర్ ప్రచారం జరగలేదు. ఇక్కడ ఇంఛార్జిగా వ్యవహరిస్తున్న మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా ఆధ్వర్యంలో పట్టణంలో జోన్ల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఇందులో పార్టీ జిల్లా అధ్యక్షులు పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప నగర మేయర్ సురేష్‌బాబు, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, వైసీపీ ఈస్ట్ జోన్ అధ్యక్షులు పెద్దిరెడ్డి రామ్ మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. కమలాపురంలో పార్టీ నియోజక వర్గ ఇంఛార్జి పి.నరేన్ రామాంజులరెడ్డి నాయకత్వంలో ఈ సమావేశం నిర్వహించారు. ఇక ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు రాంప్రసాద్‌రెడ్డి, బద్వేల్‌లో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుండగా ఎమ్మెల్యే దాసరి సుధా వీలుచిక్కినప్పుడు ఈ సమావేశానికి హాజరవుతున్నారు. ఇక మైదుకూరులో మాజీ ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో, జమ్మలమడుగులో ఎమ్మెల్సీ పి.రామసుబ్బారెడ్డి ఆధ్యక్షతన బాబు ష్యూరిటీ –మోసం గ్యారెంటీ కార్యక్రమం జరుగుతుండగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి కూడా హాజరయ్యారు. ఇక పులివెందుల కార్యక్రమాలన్నీ ఎంపీ వైయస్.అవినాష్‌రెడ్డి సారథ్యంలో సాగుతున్నాయి. ఇలా జిల్లా వ్యాప్తంగా వైసీపీ కార్యక్రమాలు సాగుతున్నా ఆశించిన మైలేజీ కనిపించడం లేదు. ప్రజలను ఇందులో భాగస్వామ్యం చేయకుండా, అధిష్టానం తమనెత్తిన పెట్టిన కార్యక్రమం అన్నట్లు భావించి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. అందుకే వైసీపీ నేతలు చేపట్టిన కార్యక్రమం గురించి ప్రజలెవరూ పట్టించుకోవడం లేదు. ప్రజా భాగస్వామ్యం ఉంటేనే ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందన్న వాస్తవం వైసీపీ నేతలకు తెలియంది కాదు.

### కడపలో చాప చుట్టేశారా?..

కడప నగరంలో చాప చుట్టేసేందుకు వైసీపీ నేతలు సిద్ధమైనట్లు కనిపిస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస ఘటనలే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కడపలో టీడీపీ దూకుడు మీదుంది. అధికారం చెలాయిస్తుండటంతో అది సహజమే. అయితే ఆపార్టీని నిలవరించేందుకు వైసీపీ నేతలు ఎందుకు వెనుకబడుతున్నారో అంతుచిక్కడం లేదు. నగరపాలక సంస్థ మేయర్ కె.సురేష్‌బాబు, మాజీ డిప్యూటీసీఎం అంజాద్‌బాషా, పార్టీ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డిలు కడపలో పార్టీకి పునాదులు వంటివారు. కానీ వీరి మధ్య చీలికరావడంతోనే వైసీపీ ఇబ్బందులు ఎదుర్కొంటోందనే అభిప్రాయం కింది స్థాయి పార్టీ క్యాడర్‌వరకు చేరింది. వీరి అభిప్రాయభేదాలే కార్పొరేటర్ల వరకు చేరి మూడు గ్రూపులుగా విడిపోయారు. ఇందులో వాస్తవమున్నా ఈ నేతలందరూ కలిసే పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్నారు. కానీ వారిలో మునుపటి ఆప్యాయత కనిపించడం లేదు. మొక్కుబడి తంతు కొనసాగుతోంది. ఫలితంగా గత ఐదేళ్ళు కడప నగరంలో జరిగిన అభివృద్ధి, ప్రభుత్వం కేటాయించిన నిధులు కూడా ప్రజలకు వివరించడంలో వైసీపీ నేతలు విఫలమవుతున్నారు. మేయర్ మొదలు కార్పొరేటర్ల వరకు వారికి రాజ్యాంగం ప్రకారం సంక్రమించిన ప్రోటోకాల్‌ను కూడా కోల్పోతున్నారు. ప్రజలు ఓట్లేసి ఎన్నుకున్న తమను అధికారులు ఖాతరు చేయకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తుంటే ప్రశ్నించే ధైర్యం కూడా వైసీపీ కార్పొరేటర్లు చేయడటం లేదు. 15వ ఫైనాన్స్ పనులకు సంబంధించిన శంకుస్థాపన కార్యక్రమాలను ఉదాహరణగా చెప్పవచ్చు, కార్పొరేటర్లు శంకుస్థాపనలు చేసినా ఏ అధికారి కూడా అందులో పాల్గొనలేదు. ఇక మైదుకూరు మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి రెండు రోజుల క్రితం చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. మైదుకూరు మున్సిపల్ ఛైర్మన్ మాచునూరు చంద్రాపై అవిశ్వాసం పెడితే తాము టీడీపీకి మద్దతు ఇస్తామని మాజీ ఎమ్మెల్యే చెప్పినట్లు ప్రచారం సాగుతోంది. ఇది ఏమేరకు రాజకీయ ఎత్తుగడో అర్థం కావడం లేదు. కానీ వైసీపీ పరువుమాత్రం పోతోందని ఆపార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

## అభివృద్ధి బాటలో ఆంధ్ర రాష్ట్రం



(మొదటి పేజీ తరువాయి)

కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు, గ్రామస్తులు తమ సమస్యలు నేరుగా ఎమ్మెల్యే కి తెలియజేయగా, ఆయా సమస్యల పరిష్కారానికి తక్షణమే అధికారులను ఆదేశించారు. గ్రామంలో పలువురు వృద్ధులు, మహిళలు, యువత తదితరులు చంద్రబాబు పాలనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇప్పుడు నిజమైన పాలన నడుస్తోంది అంటూ అభిప్రాయాలు వ్యక్తం చేశారు, చంద్రబాబు కల ఇంటింటికీ అభివృద్ధి, ప్రతి మనిషికీ భరోసా. అదే దిశగా మేము ప్రతి రోజు పనిచేస్తున్నాం. ఈ ప్రభుత్వం ప్రతి ఒకరికి మేలు చేస్తుందని ప్రతి ఒక్కరి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే చంద్రన్న ఆశయమని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు (పిఏపిసి ఎస్ ) ఛైర్మన్ లేబాక నాగేశ్వరరెడ్డి, తహసిల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, యు పి ఆర్ డి శ్రీధర్, ఆర్ఐ సందీప్, మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్ర రెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, దర్శ వెంకట సుబ్బరాయుడు, కొప్పల చిట్టిబాబు, కల్లూరి మధుసూదన్ రెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, ఎర్రమాచు భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, అంబవరం రమణ, ఫైర్ శివారెడ్డి, పుల్లగూర శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య యాదవ్, జయ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, కోట్లూరు కృష్ణారెడ్డి, హరికృష్ణ యాదవ్, వీర రాఘవరెడ్డి, భాకరాపురం నాగ సుబ్బారెడ్డి, నిమ్మకాయల రమణారెడ్డి, శంకర్ రెడ్డి, దూళి రవి, టీజీపల్లి శివ కేశవరెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, రాఘవరెడ్డి, చంద్రారెడ్డి, రాణా ప్రతాప్, మబుతార, గౌస్ బాషా తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## భార్యను చంపి పోలీసులకు లొంగిపోయిన భర్త

(మొదటి పేజీ తరువాయి)

సంబంధం గమనించి అనేక మార్లు మందలించడం జరిగిందని అప్పటికి కూడా అక్రమ సంబంధం కొనసాగిస్తుం డటంతో రెండు రోజుల క్రిందట సుజాతను చంపి గోనేసంచిలో గుక్కి బ్రహ్మంగారి మఠం మండలం, ముదిరెడ్డిపల్లె అటవీ ప్రాంతంలో పడేసినట్లు పోలీసులకు తెలపడంతో పోలీసులు డిఎస్పి జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శివ శంకరయ్య, చాపాడు ఎస్సై చిన్న పెద్దయ్య సిబ్బందితో కలిసి గాలింపు చేపట్టి మృతదేహాన్ని కనుగొన్నారు. అనంతరం పోస్టుమార్టం కొరకు పంపడం జరిగింది. లొంగిపోయిన గోపాల్ ను పోలీసులు విచారిస్తున్నారు.

## మృతురాలి కుటుంబానికి పాలకొండు రాజశేఖర్ రెడ్డి ఆర్థిక సాయం



**అట్లూరు, మేజర్‌న్యూస్:** అట్లూరు మండలం కుంభగిరి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్ వెంకటాపురం జొన్నవరం కాలనీకి చెందిన పల్లాల గంగమ్మ (80) అనారోగ్యం కారణంగా శుక్రవారం మరణించింది వెంటనే సమాచారం తెలుసుకున్న అట్లూరు మండల టిడిపి యువ నాయకుడు పాలకొండు రాజశేఖర్ రెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులతో చరవాణిలో మాట్లాడారు ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా అండగా ఉంటామని భరోసానిచ్చారు అనంతరం దహన సంస్కారాల కోసం పాలకొండు రాజశేఖర్ రెడ్డి 5000 రూపాయలను టిడిపి నాయకుడు జెసిబి సుబ్బారెడ్డి చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో మల్లెం కొండయ్య, పెంచలయ్య, లక్ష్మీ నరసయ్య, నారా ఎల్లయ్య, శీను, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సృష్టిస్తాం

**ర్యాలీ మానవహారంలతో స్వచ్ఛఆంధ్ర కార్యక్రమం**
**ఈఓపిఆర్‌డి హరికృష్ణ**




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ప్లాస్టిక్ వాడటం వలన అన్ని రోగాలు వచ్చే అవకాశం ఉందని ప్లాస్టిక్‌ను నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సృష్టి స్తామని దువ్వూరు ఈఓపిఆర్‌డి హరికృష్ణ తెలిపారు. శనివారం మండల కేంద్రమైన దువ్వూరులో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలలో భాగంగా "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్" అనే అంశం మీద అవగాహన కార్యక్రమం, ర్యాలీ మానవహారంలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్ డి హరికృష్ణ, దువ్వూరు సర్పంచ్ దండు చెన్నరాయుడు లు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపి, ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలు, రోగాలు వివరించడంతో పాటు ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అంతమొందించేందుకు 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' అనే అంశం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారి పనులలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిషేధించాలని అన్నారు. ప్లాస్టిక్ వాడడం వల్ల అనేక జబ్బులు వస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, సంధ్య వాణి, సంధ్య, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఉపాధి సిబ్బంది బాల మునయ్య ,టిడిపి నాయకులు శెట్టి నాగరాజు యాదవ్, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కూడదు

**వైవీయూ వీసీ అల్లం శ్రీనివాసరావు**



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** యోగి వేమన విశ్వవిద్యాలయం వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగ కూడదని నాణ్యమైన ఆహార పదార్థాలు అందించాలని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు అధికారులకు, సిబ్బందికి ఆదేశాలిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన వసతి గృహాలను,, భోజనశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నీటి సమస్య ఉందా అంటూ ఆరా తీశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అలానే స్కాలర్ల హాస్టల్, భోజనశాలను పరిశీలించారు. కొందరు విద్యార్థులు వారంలో ఒకరోజు మెస్ లో భోజనం చేసిన అన్ని రోజులకు బిల్లు వస్తోందని తద్వారా తమకు ఆర్థిక సమస్య ఎదురవుతోందని వీసీ దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని పరిశీలిస్తానని వారికి హామీ ఇచ్చారు. వైస్ చాన్సలర్ వెంట వై.వి.యు. పి.జి కళాశాల ప్రిన్సిపల్, వసతి గృహాల చీఫ్ వార్డెన్ ప్రొఫెసర్ టి. శ్రీనివాస్, ప్రొద్దుటూరు వై వి యు డాక్టర్ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జయ రామిరెడ్డి, సమన్వయకర్త డాక్టర్ రెడ్డయ్య, వార్డెన్లు ఉన్నారు.

## బి.మఠం తాహసిల్దార్ ను సన్మానించిన టిడిపి యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బి.మఠం తాసిల్దార్ కె.కార్తీక్ ను మర్యాద పూర్వకంగా శనివారం టిడిపి యువ నాయకుడు కానాల మల్లికార్జున రెడ్డి సాలువ కప్పి,పూలమాల వేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో జాన్సన్,టిడిపి నాయకులు పుటాల శివ యాదవ్,రామాంజనేయులు, చంద్ర,ఓబుల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్ర - స్వచ్ ఆంధ్ర ప్రోగ్రాం




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర– స్వచ్ ఆంధ్ర ప్రోగ్రాం భాగంగా కడప ప్రభుత్వ బాలురు జూనియర్ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం శనివారం విద్యార్థులు, అధ్యాపకులు కలసి పరిసరాలను శుభ్రం చేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేయడం తదితర శుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి, విద్యార్థినీ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడకానికి సంబంధించిన హానికర ప్రభావాలను, వాటి వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని వివరంగా తెలియజేశారు. అలాగే, పునర్వినియోగం, ప్లాస్టిక్ నివారణ మార్గాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ చెప్పాలి రాజారావు, అధ్యాపకులు అభిబుల్లా, శ్రీరాములు రెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్రమౌళి, సుధాకర్ రాజా, యోగేశ్వర్ రెడ్డి, లైబ్రరీ రామసుబ్బయ్య, అధ్యాపక అధ్యాపకేతది సిబ్బంది,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## చాపాడులో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర

**ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి.**
**డాక్టర్లు కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసు**



**చాపాడు, మేజర్‌న్యూస్ :** చాపాడు మండలంలోని నక్కలదిన్నె పీహెచ్ సి పరిదిలో స్వర్ణ ఆంధ్ర ,స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని డాక్టర్ కావ్య మాధురి, డాక్టర్ ఓబులేసు ఆధ్వర్యంలో జరపడమైనది. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్లాస్టిక్ వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు,ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకడం, పర్యావరణాన్ని కాపాడుకోవడం ఎంతైన అవసరమని, అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతలను పాటించాలని డాక్టర్లు తెలియజేశారు. ఆసుపత్రిలో శుభ్రం చేశారు. అవసరం లేని ప్లాస్టిక్ రహిత రాష్ట్రం ు ప్లాస్టిక్ ని నిషేదిద్దాం, పరిసరాల పరిశుభ్రత – ఆరోగ్యానికి భద్రత, స్వచ్ఛ ఆసుపత్రి – ఆరోగ్యానికి మైత్రీ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్‌వైజర్ భవాని, ఏఎన్‌యంలు వనజ, శోభా రాణి, ఆరోగ్యమేరీ, ఆశా కార్యకర్తలు పోతులూరమ్మ, సావిత్రీలు పాల్గొన్నారు.

## రిమ్స్ లో శ్రీ నారాయణ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** శ్రీ నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం రోగుల సహాయకులకు రిమ్స్‌లో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ నారాయణ సేవ ట్రస్ట్ అధ్యక్షులు వై. సాయి కిరణ్ రాజు మాట్లాడుతూ ప్రతి శనివారం రిమ్స్ ప్రాంగణంలో అన్నదానం నిర్వహిస్తున్నామని తెలిపారు. మానవసేవయే మానవ సేవకు భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. తమ ట్రస్టు నిర్వహించే సేవ కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అన్ని దానాలలో అన్నదానం ఎంతో పుణ్యకార్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీ నారాయణ సేవ ట్రస్ట్ సభ్యులు నరసింహ, విష్ణు,అనిల్, ఓబులేసు,కార్తీక్,భార్గవ్, ధరణి ,శ్రావణ్, నరహరి, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## ఇనగలూరులో కారుతో ఢీ రాడ్లతో దారుణ దాడి

**పాత కక్ష్యలే ప్రాణాల మీదికి!**



**తొండూరు, మేజర్‌న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం ఇనగలూరు గ్రామంలో శనివారం ఉదయం కారుతో ఢీ – రాడ్లతో దారుణ దాడి జరిగిన సంఘటన చోటు చేసుకోవడం జరిగింది. పాత కక్షలు ప్రధాన కారణగా కారుతో ఢీ కొట్టి రాడ్లతో తలపై మోది తీవ్రంగా గాయ పరిచారు. పోలీసుల వివరాల మేరకు సైదాపురం వద్ద ద్విచక్రవాహనంపై వెళ్తున్న సమరసింహారెడ్డి, హరికిషోర్‌రెడ్డిలను ప్రత్యర్థులైనా దస్తగిరిరెడ్డి అతని అనుచరులు కలిసి కారుతో ఢీకొట్టి రాడ్లతో మోది, తలలపై అతి దారుణంగా దాడి చేశారు. రక్తపు మడుగులో కూలిపోయిన బాధితులను స్థానికులు పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో కడపకు రిఫర్ చేశారు. గతంలో ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈసారి పరిస్థితి పూర్తిగా అదుపు తప్పినట్లు స్థానికులు చెబుతున్నారు. చిన్న పనికి గ్రామంలో ప్యాక్షన్ రికేతిస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. డి.ఎస్.పి మురళి నాయక్ మరియు తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అనంతరం విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు జోగి రెడ్డి టిడిపి నాయకులతో కలిసి పులివెందుల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించారు.

## శ్రీ రామాపురం పుణ్య క్షేత్రంలో ఆదివారం ఆడికృత్తిక మహోత్సవం

**నిత్య కళ్యాణ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు హోమాలు**



కమలాపురం, మేజర్‌న్యూస్ : సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి జన్మ నక్షత్రమైన ఆషాడమాస కృత్తికా నక్షత్రం సందర్భంగా కమలాపురం మండలం రామాపురం మహా పుణ్యక్షేత్రంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత ద్వికంధర షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆడికృత్తిక మహోత్సవం ఆదివారము నాడు అత్యంత వైభవంగా జరగనుంది.ఈ భువిలో ఎక్కడా లేనివిధంగా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణం జరిగే ఆలయం ఈ క్షేత్రంలో మాత్రమే ఉండడంతో ఆడికృత్తిక నక్షత్రం రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనార్థం విశేష సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారు ఈ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు షణ్ముఖుడిగా రెండు కంఠాలు కలిసి ఉండి ద్వికంధరుడిగా వెలిసి ఉండడంతో ఈ ఆలయంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని ఆడికృత్తిగా మహోత్సవం రోజున పూజించడం కోసం విశేష సంఖ్యలో భక్తాదులు విచ్చేస్తూ ఉంటారు .ఉదయం నాగ బంధ హోమం కాలసర్ప దోష నివృత్తి హోమం సుబ్రహ్మణ్య హోమముతో పాటు ఇతర అనేక హోమ కార్యక్రమాలు, పూజలు , శత అష్టోత్తర కలశాభిషేకం పంచామృతాభిషేకంతో పాటు అనేక రకాల పూజలు నిర్వహిస్తున్నారు.ఉదయం మాడవీధులలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కావడి ఉత్సవం అత్యంత వైభవంగా జరగనుంది సాయంత్రం మయూర వాహనంపై వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఊరేగింపు నిర్వహిం చనున్నారు ఆలయానికి విచ్చేసే భక్తులందరికీ ఆలయ ప్రధాన సేవకులు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ సేవకులు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారు ఎక్కడా లేని రూపాలతో వెలసి ఉండడంతో స్వామి దర్శనార్థం ఆడికృతిక మహోత్సవం రోజు విశేష సంఖ్యలో భక్తులు ఆలయంలో పూజలు నిర్వహిస్తారు సుబ్రహ్మణ్యేశ్వర ఈ ఆడికృత్తిక మహోత్సవం రోజున సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించి అనుగ్రహం పొందాలని వేద పండితులు సూచిస్తు న్నారు, ఆలయ అర్చక స్వాములు జగదీష్ శర్మ ఆధ్వర్యంలో పూజలు మారుతీ రామ శర్మ ఆధ్వర్యంలో హోమా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## అభివృద్ధి, సంక్షేమ పాలనలో పారదర్శకత

**పెద్దనపాడు, తుమ్మలపల్లె గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు**
**జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి**



**ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి సంక్షేమంలో పారదర్శకత ఉందని జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు. సుపరిపాలనే ధ్యేయంగా ఇంటింటికి తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శనివారం జమ్మలమడుగు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ఎర్రగుంట్ల మండల పరిధిలో పెద్దనపాడు, తుమ్మలపల్లె గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో సీఎం చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలలో కొన్ని నెరవేరాయి ఇంకొన్ని త్వరలో నెరవేర పోతున్నాయని చెప్పటానికి సందేహం లేదని, కూటమి ప్రభుత్వ పాలనలో పెన్షన్లు, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, రేషన్ కార్డులు, టిడ్కో ఇల్లు మొదలగునవి అని తెలిపారు. తాము చేసిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలతో పాటు జగన్ చేసిన విధ్వంస పాలన గురించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎలా గాడిలో పెట్టాలో అనే ఆలోచనలపై సీఎం చంద్రబాబు తీవ్రంగా కృషి చేస్తున్నారని అన్నారు. ఏడాది పాలనలో సాధించిన ప్రగతిని ఆయన చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, పెద్దనపాడు టిడిపి నాయకులు శివారెడ్డి, రమేష్ రెడ్డిలతోపాటు తదితరులు ఉన్నారు.

## మాతృ మరణాలపై డిఎంహెచ్ఓ సమీక్ష



**కడప టౌన్, మేజర్‌న్యూస్:** మే,జూన్ మాసంలో సంభవించిన మాతృ మరణాలపై డిఎంహెచ్ఓ శనివారం వారి ఛాంబర్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మాతృ మరణాలకు సంబంధించిన కారణాలను, గర్భవతికి అందించిన వైద్య సేవలపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులను, ఏఎన్ఎం లు,ఆశాలతో విశ్లేషణ చేయడం జరిగినది. గర్భవతిని 12 వారాల లోపల నమోదు చేయవలయునని, సరైన సమయములో వైద్య సేవలు అందిస్తూ, గర్భవతి సమయంలో, ప్రసవ సమయంలో వచ్చు ఆరోగ్య సమస్యలపై, తీసుకోవలసిన జాగ్రత్తలపై, ప్రసవ ప్రణాళికలపై, కిల్కారి సేవలపై, అవగాహన కల్పించాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాతృమరణాల సమీక్ష కమిటీ సభ్యులు డాక్టర్ ఉమామహేశ్వర కుమార్,డాక్టర్ నీలిమ,డాక్టర్ బాలాజీ, డాక్టర్ బిందు, డాక్టర్ సాగరకుమారి, సంబంధిత ప్రైవేట్ హాస్పిటల్ కి సంబంధించిన డాక్టర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, ఏఎన్ఎం లు,ఆశాలు పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో నవ చండి హోమము



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ఆషాఢ మాసం చివరి నవమి సందర్భంగా శనివారం స్థానిక వైఎంఆర్ కాలనీ లోని అవధూత దత్తపీఠం వారి శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థాన సముదాయంలో నవచండి హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీ విశ్వేశ్వర స్వామి వారికి విశేషంగా మహాన్యాస రుద్రాభిషేకం, తదుపరి చండి హోమం, మహా పూర్ణాహుతి తదుపరి భక్తులందరికీ అన్న ప్రసాదం అందజేశారు. సాయంత్రం శ్రీ చక్ర నవావరణ పూజ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం స్వీకరించారు.

# వెల్లాలలో శ్రావణ మాసానికి ప్రత్యేకత

**25 నుంచి పూజలు ప్రారంభం - అతి పురాతన పుణ్యక్షేత్రం**





**రాజుపాలెం, మేజర్‌న్యూస్:** సాక్షాత్తు శ్రీ ఆంజనేయ స్వామి ఇక్కడ కొలువై ఉన్నాడని భక్తుల నమ్మకం పురాణాలు చరిత్ర నేపథ్యంలో వెల్లాల పుణ్యక్షేత్రం త్రేతాయుగం నాటి ఆనవాళ్లు ఇక్కడ ఉన్నాయి రామ రావణ సంగ్రామ సమయంలో లక్ష్మణుడు మూర్ఛ చెందగా శ్రీ రామచంద్రునిఆజ్ఞ మేరకు శ్రీ ఆంజనేయస్వామి సంజీవిని పర్వత అన్వేషణలోఈక్షేత్రంలో కాసేపుఆగారని పురాణ గాథలు తెలుపుతున్నాయి సంజీవిని పర్వతాన్ని ఈ ప్రాంతం గుండా మోసుకెళ్లిన స్వామివారు ఇక్కడ సంజీవరాయనామధేయుడుగా పూజలు అందుకుంటున్నాడు భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా స్వామి వారు ఇక్కడ కొలువై ఉన్నారు వెల్లాల శ్రీ చెన్నకేశవ సంజీవరాయ స్వామిగా ఈ ఆలయం ప్రసిద్ధిగాంచింది ఇక్కడ కొలువై ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామిని విష్ణుమూర్తి అవతారంగా పూజలు అందుకుంటాడు ఇంకా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామిని సాధారణంగా శ్రీ వెంకటేశ్వర స్వామి అవతారంగా భక్తులు భావిస్తారు అంతటి మహిమాన్వితమైన ఆలయంలో ఈనెల 25 శుక్రవారం నుండి శ్రావణమాస పూజలకు ఉత్సవ కమిటీ సభ్యులు గంగిరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి ఆలయ కార్య నిర్వహణ అధికారి కె.వి. రమణ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు ఐదు వారాలపాటు జరిగే శ్రావణమాస పూజల్లో ప్రతి శనివారం జిల్లా నల్లమూలల నుంచి కాకుండా నంద్యాల, అనంతపురం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో స్వామివార్లను భక్తులు దర్శించుకుంటారు శ్రీ మహావిష్ణువుదేవేరి శ్రీ మహాలక్ష్మికి అత్యంత ప్రీతిక రమైన శ్రావణమాసంలో ఆగస్టు 8న శుక్రవారం ఈ ఆలయంలో సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహి స్తారు ప్రతి ఏటా సామూహికవరలక్ష్మి వ్రతాన్ని శ్రీ సంజీవరాయ కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహి స్తారు. ఈ పూజా కార్యక్ర మాల్లో చుట్టుపక్కల గ్రా మాల నుంచి పెద్ద ఎత్తున మహిళలు ఈవ్రతంలో పాల్గొంటారు శ్రావణమా సంలో ప్రతి శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ సంజీవరాయ స్వామి ఉత్సవ విగ్రహాలను ఆలయ మాడవీధుల్లో గ్రామోత్సవం నిర్వహిస్తారు శ్రావణమాసం పురస్కరించుకొని ప్రతి శనివారం ఆలయ వెనుక భాగాన అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఉత్సవ కమిటీ సభ్యులు ఆలయ కార్యనిర్వహ అధికారి తెలిపారు.

# కడపలో అంధకారం - తాగు నీటికి కటకట

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్**



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కడప నగరంలో గత వారం రోజులకు పైగా కడప మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె కారణంగా కడప నగరంలో అంధకారం అలుముకున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తాగునీటి కొరత కూడా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోందని తెలిపారు. ఇందిరాగాంధీ సర్కిల్, ఓల్డ్ రిమ్స్ వద్ద శనివారం కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు చీకట్లో మొబైల్ టార్చ్‌లు చూపుతూ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కడప మున్సిపల్ కార్పొరేషన్ వైసీపీ పాలకవర్గం నిర్లక్ష్యంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది రోజుల నుండి కడప మున్సిపల్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ కార్మికులు ఆందోళన చేస్తున్నప్పటికీ తెలుగుదేశం పార్టీ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం, కడప మున్సిపల్ కార్పొరేషన్ వైసీపీ పాలకవర్గం సమస్యల పరిష్కారం పై స్పందించకపోవడం దారుణమన్నారు. తెలుగుదేశం పార్టీ, వైసిపి పార్టీలు కార్మిక లకు అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులు తమ విధులను బహిష్కరించి వేతనాల పెంపు, బకాయిల చెల్లింపు, సర్వీసు క్రమబద్ధీకరణ వంటి డిమాండ్లను నెరవేర్చాలని ఆందోళన చేస్తున్నట్లు వివరించారు. అయినప్పటికీ కడప మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కార్మికుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లడంలో విఫలం కావడం అన్యాయమన్నారు. కార్పొరేషన్ లోని అత్యంత కీలకమైన నీటి సరఫరా విభాగం, శానిటేషన్, లైటింగ్ విభాగం తదితర ఇంజనీరింగ్ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికుల సమ్మెతో కడపలోని ప్రధాన రోడ్లతో పాటు వీధులలో కూడా విద్యుత్ దీపాలు వెలగడం లేదన్నారు. దశలవారీగా కార్మికుల ఆందోళన చేస్తున్నట్లు వివరించారు. అంతేకాకుండా తాగునీటి సరఫరాల్లో కూడా ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నా రన్నారు. తాగునీరు లేక కడప నగరమంతా నీటి కొరతతో అల్లాడుతున్నట్లు విమర్శించారు. తాగునీటి సరఫరా అస్తవ్యస్తం కావడంతో నీటి కోసం రాత్రుల్లో ప్రజలు జాగారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలో దోమలు, కుక్కల బెడద ప్రజల ఆరోగ్యానికి సవాలుగా పరిణమించినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. అయినప్పటికీ ఎమ్మెల్యే మాధవి రెడ్డి, మేయర్ సురేష్ బాబు కార్మికుల సమస్యల పరిష్కారం పై చొరవ చూపకపోవడాన్ని కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోందన్నారు. అందువల్ల వెంటనే కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, మేయర్ సురేష్ బాబు వ్యక్తిగత ప్రయోజనాలు, స్వార్థ రాజకీయాలను విడనాడి కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ కార్మికుల ఆందోళనకు బాసటగా నిలిచిందన్నారు. ఈ నిరసన లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మయన రహమతుల్లా ఖాన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు ఎమ్మెల్యేని పరామర్శించిన మైదుకూరు ఎమ్మెల్యే



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి ఇటీవల తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో స్టార్ హాస్పిటల్ నందు గుండెకు బైపాస్ సర్జరీ చేయించుకొని చికిత్స అనంతరం హైదరాబాద్ లోనే విశ్రాంతి పొందుతున్న విషయం విధితమే. కాగా శనివారం హైదరాబాద్ లోని ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆయనను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ఆర్కేవ్యాలీలో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్




**వేంపల్లె, మేజర్‌న్యూస్:** ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ క్యాంపస్ లో స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం జాతీయ సేవా పథకం యూనిట్–14 ఆధ్వర్యంలో ప్లాస్టిక్, వ్యర్థ పదార్థాలు, పిచ్చి మొక్కలు తొలగించినట్లు ప్రోగ్రాం అధికారి డా. తిరుపతి రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువుల వాడకం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు అవగాహన కల్పించారు. అలాగే పరిసర ప్రాంతాల పరిశుభ్రతతో వర్షకాల వ్యాధుల నుంచి కాపాడుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి డా. రవి కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆహార విజ్ఞాన శాస్త్ర- సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం




**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలలో భాగంగా "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్" అనే అంశం మీద కార్యక్రమం 19 జూలై శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి డాక్టర్. జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామని తెలిపి, ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలు, రోగాలు వివరించడంతో పాటు ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అంతమొందించేందుకు నేడు 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' అనే అంశం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారి పనులలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిషేధించాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు కళాశాల ప్రధాన భవనం వెనుక భాగంలో ఉన్న ప్లాస్టిక్ కవర్లు మరియు ఇతర ప్లాస్టిక్ వ్యర్థాలను, చెత్త చెదారాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు డాక్టర్. జయమ్మ, ఇంజినీర్ నజ్మా, అధ్యాపకుడు డాక్టర్ జాకిర్ భాషా, పి.డి డాక్టర్ రాజశేఖర్,కళాశాలఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## చాలి చాలని జీతాలతో జీవనం ఇబ్బంది

– వేతనం పెంచాలని సర్పంచ్ కు విన్నపం



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న వివిధ కార్మికులు చాలి చాలని జీతాలతో తమ జీవనం ఇబ్బందిగా ఉందని సర్పంచ్ ఆర్. శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై తమకు వేతనం పెంచాలని సర్పంచ్ ని విన్నవించారు. దీంతో స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి వేతనాలు పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## తెలంగాణ అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవాలి

– పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తైతే ఏపి ఎడారే

– ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** కృష్ణానది మీద తెలంగాణ రాష్ట్రం అక్రమంగా నిర్మిస్తున్న పాలమూరు, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులను ఏపి ప్రభుత్వం చట్టపరంగా అడ్డుకోవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో అనుమతి లేని ప్రాజెక్టుల జాబితాలో ఈ రెండు ప్రాజెక్ట్ లు ఉన్నాయన్నారు. అయినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం దౌర్జన్యంగా వీటిని నిర్మిస్తోందని, ఇవి పూర్తైతే ఆంధ్రప్రదేశ్ లో కృష్ణానది మీద నిర్మించిన, నిర్మిస్తున్న తెలుగుగంగ, గాలేరునగరి, హంద్రీనీవా, వెలిగొండ, ఎస్ఆర్ బీసీ, నాగార్జున సాగర్, కృష్ణా డెల్టాకు నీరు అందక 50 లక్షల ఎకరాల సాగుభూమి, బీడు భూమిగా మారుతుందని, తాగునీటికి కటకట ఏర్పడుతుందని, దీంతో ఏపి రాష్ట్రం ఎడారి అవుతుందని ఆవేదన వెలిబుచ్చారు. ఇంత ప్రమాదం ముంచుకొస్తున్న సిఎం చంద్రబాబు, మాజీ సిఎం జగన్ ఏ మాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం శోచనీయం అన్నారు. వీటిని అడ్డుకోకుంటే చరిత్ర హీనులవుతారని తులసిరెడ్డి హెచ్చరించారు. అలాగే కృష్ణానది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని శ్రీశైలం లేక కర్నూలు లో ఏర్పాటు చేయాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# కంటి ఆపరేషన్ చేసిన వారికి ఉచిత పరీక్షలు

– రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

– మానవత ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి



**వేంపల్లె మేజర్‌న్యూస్:** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో గత నెల జూన్ మాసంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా కంటి ఆపరేషన్ చేయించుకున్న వారికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు ఆ సంస్థ ఛైర్మన్ బి. చక్రపాణిరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కంటి ఆపరేషన్ చేయించుకున్న 100 మందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. దీంతో పాటు ఉచితంగా మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ ఛైర్మన్ మాట్లాడుతూ మానవత ద్వారా వివిధ సేవలతో పాటు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా నేడు ఆదివారం స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాల ఆవరణంలో రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ తిరుపతి వారి సౌజన్యంతో వివిధ వైద్య సేవలు అందించే దిశగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, అలాగే వివిధ వ్యాధుల సమస్యలతో బాధపడుతున్న వారి కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని, రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని పిలుపునిచ్చారు. మానవ సేవే మాధవ సేవగా ప్రతి ఒక్కరూ భావించి, ఉత్తమ సమాజ నిర్మాణానికి భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మానవత అధ్యక్షుడు డా.యోగశ్వరబాబు, అరవింద్ కంటి ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది, మానవత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు న్యాయం చేయాలి

– నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

– జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాద్ రెడ్డి



**చక్రాయపేట మేజర్‌న్యూస్:** మామిడి పంట సాగు చేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని జడ్పీటీసీ సభ్యుడు శివ ప్రసాద్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ జిల్లాలోనే చక్రాయపేట మండలం తక్కువ వర్షపాత మండలమని, దీంతో ఎక్కువ శాతం రైతులు మామిడి చెట్లు మీద ఆధాం పడి జీవిస్తున్నారన్నారు. ఈ ఏడాది అకాలంగా వీసిన పెనగాలులతో మామిడి కాయలు, చెట్ల కొమ్మలు నెలకు రాలాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటితో పాటు మామిడి కాయలకు ధరలు లేక కొనేందుకు వ్యాపారస్తులు ముందుకు రాలేదని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. గత ప్రభుత్వంలో మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి మామిడి రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించారన్నా విషయాన్ని గుర్తు చేశారు. మండల వ్యాప్తంగా 722 మంది రైతులు 618.12 హెక్టార్ల మామిడి చెట్లకీ ఇన్సూరెన్స్ కట్టారన్నారు. అయితే ఇంతవరకు పంటనష్టం కింద ఇన్సూరెన్స్ డబ్బులు రాలేదన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం చొరవ చూపి మామిడి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

ఏఎస్ఐ శంకర్ నాయక్






**చెన్నూరు మేజర్‌న్యూస్:** విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి భవిష్యత్తులో ఉన్నత చదువులు చదువుకోవాలని ఏఎస్ఐ శంకర్ నాయక్ సూచిం చారు. శనివారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిల పై జరిగే నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ చెడు వ్యసనాలు, ఆల వాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకుని సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.అలాగే మీ గ్రామంలో ఏవైనా అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లయితే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. అలాగే పంచాయతీ కార్య దర్శి గురువేశ్వరరావు ఆధ్వర్య ంలో నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించి ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ప్లాస్టిక్ కవర్లు వద్దు గుడ్డ సంచులు ముద్దు అని నినాదం చేశారు.ఈ కార్యక్రమాలలో ప్రధానోపాధ్యాయురాలు పి.ఉమా మహేశ్వరీ, పంచాయతీ కార్యదర్శి గురువేశ్వరరావు ,సిఆర్పి గురయ్య,వీఆర్వో వేణుగోపాల్, పోలీసులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సృష్టిస్తాం

చిలంకూరులో ర్యాలీ మానవహారం లతో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**ఎర్రగుంట్ల మేజర్ న్యూస్:** ప్లాస్టిక్ వాడటం వలన అన్ని రోగాలకు వచ్చే అవకాశం ఉందని ప్లాస్టిక్ ను నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సృష్టిస్తామని ఎర్రగుంట్ల ఎంపీడీవో వెంకటరమణయ్య తెలియజేశారు. శనివారం చిలమకూరు గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలలో భాగంగా "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్" అనే అంశం మీద అవగాహన కార్యక్రమం, ర్యాలీ మానవహారం లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపి, ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్థాలు, రోగాలు వివరించడంతో పాటు ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అంతమొందించేందుకు నేడు 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' అనే అంశం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారి పనులలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిషేధించాలని అన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల వేయడం వల్ల కార్బన్ శాతం పెరుగుతుంది



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని బోనాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ విభాగం మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు యమ్మనూరి వెంకటనారాయణ రెడ్డి ప్రధాన పంట చీనిలో (పీఎండీఎస్ ) నవధాన్యాల సాగు చేయడం జరిగింది వాటిలో 30 రకాల విత్తనాలతో బీజామృతంతో విత్తన శుద్ధి చేసి ఎకరానికి 20 కేజీల చొప్పున విత్తడం జరిగింది వాటి వేర్ల నుండి ఒక్కొక్క మొక్క నుండి ఒక సేంద్రియ కర్బనమనేది భూమికి అందివ్వడం జరుగుతుంది. వాటి వల్ల సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది భూమి గుల్లబారి సారవంతం పెరిగి ప్రధాన పంటకు కావలసిన పోషకాలను అందివ్వడం కర్బన శాతాన్ని పెరిగింది భూమిలో చవటను విరిగి భూమి మంచి పోషక విలువలతో సారవంతమవుతుందని ఆయన అన్నారు. అలాగే నవధాన్యాలు ఇప్పుడు వాటిని 45 రోజుల దశ రావడంతో వాటిని భూమిలోకి కలగదునుకోవడానికి రైతు సిద్ధంగా ఉండడం జరిగింది. వీటివల్ల నాకు ఎరువు పెట్టుబడి తగ్గి ఇది ఎరువుగా కూడా నాకు ఉపయోగపడిందని రైతు సంతోషం వ్యక్తం చేశాడు.ఈ పద్ధతి చేయడం వల్ల మా ప్రధాన పంట చిని చిగుర్లు బాగా రావడం మొక్కలు బాగా ఎదగడం గమనించి నాకు ఎంతో సంతోషం అవుతుందని రైతు అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, యూనిట్ ఇంచార్జ్ జయ నాయక్, న్ ఫ్ ఐ,జోసెఫ్,రమణయ్య రైతులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం ఆర్డీవో చిన్నయ

**పులివెందుల మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల,పులివెందుల ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర మరియు పులివెందుల పురపాలక సంఘం వారితో కలిసి ప్లాస్టిక్ వాడకం నిర్మూలనపై ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ ర్యాలీలో ఆర్డీవో చిన్నయ్, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ లు మాట్లాడుతూ ప్లాస్టిక్ ఓ అద్భుతమైన రసాయన సమ్మేళన పదార్థం,దీనితో అనేక వస్తువులు అత్యంత అందముగాను రంగురంగులతో తయారు చేయవచ్చు,ఇవి చౌకగా ఉండటంతో ప్లాస్టిక్ ప్రపంచవ్యాప్తంగా వాడకంలోకి వచ్చి మానవుని ఆరోగ్యాన్ని విషపూరితం చేయడమే కాక క్యాన్సర్ ని కలగజేస్తూ మనిషి జీవన కాలాన్ని తగ్గిస్తున్నది. పర్యావరణాన్ని కాలుష్యం కలగచేయటమే కాక ప్లాస్టిక్ సంచులు జంతువులు తినడం వలన హానికర ప్రభావాలు కలుగుతున్నాయని వివరించారు. ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించి పర్యావరణాన్ని కాపాడాలని నినాదం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్ భార్గవి, కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్, కౌన్సిలర్



కాంతమ్మ, ,ప్రిన్సిపల్ డాక్టర్ బి. శ్రీనివాసులు,వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ యు.శ్రీనిత, ఎన్.శ్రీనివాస్ రెడ్డి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కోఆర్డినేటర్ డాక్టర్ బి. రమీజ మరియు ఇతర అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధంపై ఎర్రగుంట్లలోని దుకాణాలలో విస్తృత దాడులు

**ప్లాస్టిక్ వాడితే చర్యలు తీసుకుంటామంటున్న మున్సిపల్ కమిషనర్ శేషఫణి**



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** ఎర్రగుంట్ల పురపాలక సంఘం పరిధిలో ఎవరైనా ఎక్కడైనా వారి వ్యాపార సంస్థలలో దుకాణాలలో ప్లాస్టిక్ వాడితే దాడులు చేసి వారిపై అధిక జరిమానాలతో పాటు చర్యలు తీసుకుంటామని ఎర్రగుంట్ల పురపాలక సంఘ కమిషనర్ శేషఫణి తెలియజేశారు. శనివారం ఎర్రగుంట్ల పట్టణంలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న వ్యాపార సంస్థలలో, దుకాణాలలో తోపుడు బండ్ల వ్యాపారస్తుల వద్ద పండ్ల వ్యాపారస్తుల వద్ద విస్తృత దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం పూర్తిగా నిషేధం ఉందన్నారు వాడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. అందుకే ప్లాస్టిక్ రహిత ఎర్రగుంట్లను తీర్చిదిద్దడానికి ప్రతి వ్యాపారస్తుడు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకుండా ఉండాలని ఆయన కోరారు. గతంలో చాలాసార్లు దాడులు చేశామన్నారు. ఇప్పుడు కూడా ప్లాస్టిక్ నిషేధించకపోతే పరిస్థితి చాలా దారుణంగా ఉంటుందన్నారు. ప్లాస్టిక్ వాడటం వల్ల చాలా అనార్థాలు వస్తాయన్నారు. ప్రజలు సహకరించి ప్లాస్టిక్ ను నిషేధించడానికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఉదయం నాలుగు రోడ్ల కూడలి లో మెప్మా టిఎంసి నాగేంద్ర తో పాటు సీవోలు హరిత, వసంత్ రెడ్డిలు ఆర్పీలు పాల్గొని విస్తృత దాడులు చేశారు . ప్లాస్టిక్ వాడుతున్న చిరు వ్యాపారస్తులకు జరిమానాలు విధించారు.

# పర్యావరణ పరిరక్షణ ముద్దు - ప్లాస్టిక్ వద్దు

**ప్లాస్టిక్ వస్తువులు వాడమని వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ**




**కడప టౌన్ మేజర్‌న్యూస్:** స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.నాగరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్లాస్టిక్ వాడటం వలన భూమి, నీరు, సముద్రం వాయు కాలుష్యాలకు గురి అవుతున్నాయని తెలిపారు. నీటిలోని జలచరాలు ప్లాస్టిక్ వ్యర్థాలు మింగడం వలన మరణానికి గురి అవుతున్నాయని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వలన హానికరమైన వాయువులు విడుదల అవుతున్నాయని, ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహారంలో కలిసిపోవడం వలన విషపూరితమైన రసాయనాలు వెలువడి మనుషులకు చేరి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయన్నారు. పర్యావరణ వ్యవస్థ దెబ్బ తినడంతో పాటు జీవవైవిధ్యం తగ్గుతుందన్నారు .ప్లాస్టిక్ ని సృష్టించడం, రీసైక్లింగ్ చేయడము రెండు విషపూరిత వాయువులు అని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది కార్యాలయ ప్రాంగణమంతా శుభ్రపరిచారు. తదుపరి కార్యాలయంలో వైద్య సిబ్బందితో ప్లాస్టిక్ వాడటం వలన కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని, ప్లాస్టిక్ వాడటం మానివేస్తామని, స్వచ్ఛ ఆంధ్ర–ఆరోగ్య ఆంధ్ర దిశగా ముందడుగు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ ఉమామహేశ్వరకుమార్, డాక్టర్ శశి భూషణ్ రెడ్డి, డాక్టర్ వెంకట చంద్రారెడ్డి,డిఎంఓ మనోరమ , డెమో భారతి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గుడ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై అవగాహన

**– వీటి పట్ల విధ్యార్థులకు అవగాహన అవసరం**



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక ఏపి మైనారిటీ ఉర్దూ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, రోడ్డు బధ్రత లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం వేంపల్లె ఎస్సై తిరుపాల్ నాయక్ వివిధ అంశాలపై విధ్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వీటి పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. పిల్లలు బయట ఎలా ప్రవర్తించాలి, అపరిచితుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. పిల్లల బధ్రతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీటికి దూరంగా ఉండాలన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. జాగ్రత్తగా రోడ్డు దాటడం, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడం చిన్నతనం నుంచే అలవాటు చేసుకోవాలన్నారు. క్రమశిక్షణతో బాధ్యతగా చదువుకొని తల్లిదం డ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. బంగారు భవిష్యత్ కు బాటలు వేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుగుణమ్మ, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పల హారికకు సంఘీభావం తెలిపిన దూదేకుల రాష్ట్ర అధ్యక్షులు ఓతూరు రసూల్



**పులివెందుల మేజర్‌న్యూస్:** మాజీ ఆంధ్రప్రదేశ్ నూర్ బాషా కార్పొరేషన్ చైర్మన్ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నూర్ భాషా దూదేకుల విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఒతూరు రసూల్ శనివారం కృష్ణ జిల్లా పరిషత్ చైర్మన్ ఉప్పాల హారిక మీద ఇటీవల జరిగిన దాడికి నిరసనగా వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమెతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకి ఎల్లప్పుడూ అండగా ఉంటారని ధైర్యాన్ని నింపుతూ భరోసా కల్పించారు . ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎమ్ సి చైర్మన్ ఆకివీడు హుస్సేన్, కనిగిరి పొద్దుటూరి బాజీ , కృష్ణ జిల్లా వైసిపి నాయకులు పులిమద్ది చిన్న మస్తాన్ , వైసిపి నాయకులు షేక్ బుడే ,మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం

కడప క్రైమ్ మెజర్‌న్యూస్: యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారని, సమాజం లోని ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలను విక్రయించే, వినియోగించు వారి వివరాలను పోలీస్ శాఖ కు అందించి అలాంటి వారిలో మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఈగల్ టీం అధికారులు పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా 'ఈగల్' టీం ఆధ్వర్యంలో కడప నగరంలోని మునిసిపల్ హైస్కూల్ (మెయిన్) లో శనివారం యాంటి డ్రగ్స్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈగల్ అధికారులు మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సమీప ప్రాంతాలలో కానీ, నివసించే చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్న గంజాయి విక్రయిస్తున్న, సమాచారం తెలిస్తే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 ద్వారా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల వాడటం వల్ల విచక్షణా శక్తిని కోల్పోతారని వారు తెలిపారు సామాజిక ,మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన



పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు పోలీస్ శాఖకు సహకరించి యువత తమ బంగారు భవిష్యత్తు బాటలు వేసుకోవాలని వారిని కోరారు, ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కలిగి ఉండి ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడ కుండా ఉండేందుకు తమ వంతు కృషి చేస్తామని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు చేసే వ్యక్తుల సమాచారాన్ని పోలీస్ శాఖకు తెలియచేస్తానని కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు ముబీన్ రెహానా, విద్యార్థులు, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న పిల్లల ప్రత్యేక వైద్య శిబిరం నేడు

**కడప టౌన్ మేజర్‌న్యూస్:** నగరంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు చిన్న పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రముఖ ఆడియాలజిస్టులు,స్పీచ్ లాంగ్వేజ్ పాథాలజిస్టులు బాబురావు,ప్రవళ్ళిక లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆది సొసైటీ ఫర్ అప్ లిప్మెంట్ ఆఫ్ రూరల్ ఎకానమీ స్వచ్ఛంద సంస్థ, కడప లోని రత్న స్పీచ్ అండ్ హియరింగ్ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహిస్తు న్నామన్నారు. పిల్లలలో ఎదుగుదల లోపం, చదువులో వెనుకబాటుతనం, మాటలు, వినికిడి లోపం తదితర సమస్యలకు వైద్యులు పరిశీలించి తగు వైద్య సలహాలు, సూచనలు అందజేస్తారన్నారు. అలాగే ఆటిజం, హైపర్ యాక్టివిటి, బుద్ధి మాంద్యం లాంటి సమస్యలకు అనుభవజ్ఞులైన చిన్న పిల్లల వైద్యులచే అవగాహన సదస్సు ఉంటుందని చెప్పారు. ఈ సదస్సులో హైదరాబాద్ రెయిన్ బో హాస్పిటల్ కు చెందిన ప్రముఖ చిన్న పిల్లల మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎన్. సోమశేఖర్ పాల్గొం టారని తెలిపారు. అలాగే 26 సంవత్సరాల సుదీర్ఘ అనుభవజ్ఞులైన ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డా. నాగేంద్రప్రసాద్,డా.ఓబుల్ రెడ్డి,డా.వంశీధర్ లు అవగాహన కల్పిస్తారని తెలిపారు. కావున ఉమ్మడి కడప జిల్లా ప్రజలు శిబిరానికి విచ్చేసి తమ పిల్లల శారీరక , మానసిక ఎదుగుదలకు తగు వైద్య చికిత్సలు పొందాలని సూచించారు. పేర్ల నమోదు కొరకు 7032129936 అనే సెల్ నెంబర్ ను సంప్రదించాలని వారు కోరారు

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం గ్రామంలో ఎంతో ప్రసిద్ధి గాంచిన పురాతన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా స్వామివారికి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం, సహస్ర నామార్చన, అష్టోత్తర శతనామావళి తదితర పూజ కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలం కారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ఈ ఆంజనేయ స్వామి ఆలయానికి భక్తులు ఎంతో నమ్మకంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజలు అలంకారాలు భక్తుల సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతుందని, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఆలయానికి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు సేవకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దిగువ తంబళ్లపల్లె లో థీమ్ ప్లాస్టిక్ వద్దు గోనే సంచులు ముద్దు పై ర్యాలీ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**కలసపాడు మేజర్‌న్యూస్:** మండలంలోని ఎగువ తమలపల్లె గ్రామ సచివాల పరిధిలోని దిగువ తంబళ్లపల్లెలో ప్లాస్టిక్ వాడటం వలన అన్ని రోగాలకు వచ్చే అవకాశం ఉందని ప్లాస్టిక్ ను నిషేధించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని సృష్టిస్తామని ఏగువ తంబళ్లపల్లె సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్ సాయి తెలియజేశారు. శనివారం దిగువ తంబళ్లపల్లె గ్రామంలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమాలలో భాగంగా "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్" అనే అంశం మీద అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపి, ప్లాస్టిక్ వినియోగంతో వచ్చే అనర్ధాలు, రోగాలు వివరించడంతో పాటు ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయాలపై అవగాహన కల్పించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను అంతమొందించేందుకు నేడు 'ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్' అనే అంశం స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారి పనులలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగం నిషేధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాల సిబ్బంది డిజిటల్ అసిస్టెంట్ రాహుల్ ఇంజనీర్ అసిస్టెంట్ సాయి ఫీల్డ్ అసిస్టెంట్ బోయల్ల రాజు టిడిపి నాయకులు మల్లి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సాంప్రదాయంగా సప్త శనివార వ్రతాలు

### ప్రత్యేక అలంకారంలో వెంకన్న



**సింహాద్రిపురం మేజర్‌న్యూస్:** సింహాద్రిపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శనివారం సప్త శనివారం రత్తాలు ఆలయ ప్రధాన అర్చకు లుహరిప్రసాద్ శర్మ ఆధ్వర్యం లో వివిధ రకాలపూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ముందుగా వెంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం సహస్రనామార్చన తదితర పూజా కైకర్యాల అనంతరం స్వామివారు భక్తులకు ప్రత్యేక దర్శనమిచ్చారు. వ్రత పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను ప్రత్యేక బాక్సుల్లో వ్రతం లో పాల్గొన్న భక్తులకు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఆలయ కమిటీ సభ్యులు తది తరులుపాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం లో పీఎండ్స్ పంట కోత చూపుతున్న రైతు

**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలం లోని ఆక్కులాగారిపల్లి గ్రామంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రైతు లోకునాథ్ రెడ్డి ప్రకృతి వ్యవసాయ పద్ధతి లో 1 ఎకరాకి 30 రకాల విత్తనాలతో 30 Kg లతో 4.00 ఎకరాలలో పీఎండ్స్ ( నవధాన్యాలు)వేయడం జరిగింది. సుమారు పీఎండ్స్ వేసిన 46 రోజుల తర్వాత పంట కోత ప్రయోగం సి సి ఈ, చేసి పొలం లో ప్రకృతి వ్యవసాయ బయో మాస్ కోసం చేయడం జరిగిందన్నారు. పీఎండ్స్ లో 5లి5 కొలతలలో సి సి ఈ, చేయడం 49.500 కేజీ ల దిగుబడి వచ్చింది. దీనిబట్టి 1.00 ఎకరాలో పీఎండ్స్ వేయడం వల్ల 8019 కేజీ ల బయో మాస్ వచ్చింది. అని అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ పీఎండ్స్ వేయడం వల్ల ప్రకృతి వ్యవసాయం లో ప్రధాన పంట చీని పంట కు మంచి దిగుబడి వస్తుంది. .ఇక్కడ రైతు కూడా వారి అనుభవం తో పీఎండ్స్ వేయడం వల్ల భూమి లో సారావంతం చేసి ప్రధాన పంట లో దిగుబడి బాగా వచ్చింది. భూమి గుల్లవారి నీటిని పట్టుకునే గుణాన్ని కలిగి ఉంటుందని అదేవిధంగా నవధాన్యాల వేర్ల నుండి భూమికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది అని



ఆయన రైతులకు వివరించారు. ఈ ఫీల్డ్ లో ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, న్ ఫ్ ఐ,జోషాప్,యూనిట్ ఇంచార్జ జయనాయక్, ఐ సి ఆర్ పి, ,యశోద,రమణ, మరియు రైతు లోకనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## గంబూసియా చేపలు విడుదల



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** నందిమండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తిప్పి రెడ్డి పల్లె గ్రామంలో డాక్టర్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మలేరియా అధికారి ఆదేశాలతో నిలువ ఉన్న నీటి లో గంబూసియా చేపలు విడుదల చేశారు ఇవి డెంగీ, మలేరియా, చీకున్ గన్య, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులను కలుగ చేయు దోమలను, లార్వా లను చంపుతాయని తెలిపారు... ఈ కార్యక్రమం లో ఎమ్. పి. హెచ్. ఇ. ఓ. రామ ప్రతాప్, ఎమ్. పి. హెచ్. ఏ. వెంకట సుబ్బయ్య, ఏ. ఎన్. ఎమ్. యశోద, ఆశా సుబ్బలక్ష్మి పాల్గొన్నారు....

## పురపాలక సంఘం పరిధిలో సందు రస్థాలు దొడ్డి రస్తాలు ఆక్రమించిన వారికి నోటీస్ లు ఇవ్వాలని ఆదేశాలు..!

### బద్వేల్ మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి..



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలోని మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా శనివారం సుమిత్ర నగర్ ,పద్మావతి ఆసుపత్రి లైన్ మొదలగు ప్రాంతాలలో బద్వేల్ మున్సిపల్ కమిషనర్ పర్యటించారు. పర్యటనలో భాగంగా రానున్న వర్షాకాలంలో డ్రైనేజీ కాలువల మురికి నీరు వెళ్లేందుకు సందు రస్తాలను డ్రైనేజీ కాలువలు పైన స్టెప్స్, మరుగుదొడ్లు నిర్మాణాలను అక్రమకట్ట డాలుకట్టి మురుగు నీరు పారుదలకు, సిల్ట్ తీయుటకు,తీసిన సిల్ట్ బయటకు తీసుకొని పోవడానికి మున్సిపల్ సిబ్బందితీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఆటంకం జరుగుతుం దన్నారు. బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో సందు రస్థాలు దొడ్డి రస్తాలు ఆక్రమి ంచిన వారికి వెంటనే అక్రమ నిర్మాణ దారుల కినోటీస్ లు ఇవ్వాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందినీ ఆదేశించారు. రోడ్డుకు వదలవలసిన స్థలం కంటే వదల కుండా స్టెప్స్ రోడ్డు మీదకు కట్టి ప్రజలకు ఇబ్బంది కలగజే స్తున్నారు. అటువంటి నిర్మాణాన్ని ంటినియజ మానుదారులుస్వచ్ఛందంగా తొలగించ వలెనని తెలిపారు. రోడ్డుమీదకి వచ్చేట్లు స్టెప్స్ కట్టి ప్రజలకు అసౌకర్యం కలిగిం చరాదన్నారు. ప్రతి ఒక్కరు ప్లాన్ అప్రూవల్ అయిన తర్వాత ఇండ్లు కట్టుకు ంటే సమస్యలు ఉండవని తెలిపారుబి .టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఫీల్డ్ లో తిరు గుతూ ఉండాలని నిర్లక్ష్యం వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుం టామన్నారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు స్టేషన్లలో "స్వర్ణాంధ్రు స్వచ్ఛ దివస్"



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** "స్వర్ణాంధ్రు స్వచ్ఛ దివస్" కార్యక్రమం కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిసంరాలలో ఈ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ మూడవ శనివారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో తమ వంతు భాగంగా ఎస్సైలు, సి.ఐ లు, సిబ్బంది పాల్గొని ఆయా పోలీసు స్టేషన్లు, పరిసరాలను శుభ్రం చేశారు,చీపుర్లు చేత పట్టి చెత్తా చెదారాన్ని ఊడ్చి పరిసరాలను శుభ్రం చేశారు, పిచ్చి మొక్కలను తొలగించి చిన్న చిన్న గుంతలు సైతం పూడ్చారు.పోలీసు స్టేషన్ల ఆవరణ, పరిసరాలలో మొక్కలు నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో ఆయా పోలీస్ స్టేషన్లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ముస్లింల వక్త బోర్డు ఆస్తుల పరిరక్షణ ధ్యేయంగా ఇన్సాబ్




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** ముస్లిం సోదరుల పై కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు సవతి ప్రేమ చూపించడం సరైన పద్ధతి కాదు సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్ ప్రభుత్వాలపై మండి పడ్డారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల పట్టణంలోని ఇన్సాబ్ కార్యాలయం ఆవరణంలో ఫిరోజ్ అధ్యక్షతన శనివారం 4,30 నిమిషాలకు సమావేశం జరిగినది అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడంతో కులాలకు, మతాలకు, ప్రాంతాలకు చిచ్చు పెట్టడం ముస్లింలను ఇబ్బంది పెట్టి సవతి ప్రేమ వల్లే చూపిస్తున్నారని వారన్నారు అలాగే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వత్తు బోర్డు ఆస్తులపై కాజేసీ ముస్లింలకు ఆదాయాన్ని చేకూరుస్తున్న ఆస్తులు గనుక వాటిని ఏదో విధంగా లేకుండా చేయాలన్న తీరు మార్చుకోవాలని వారన్నారు, దుల్హాన్ పథకాన్ని అమలులో చేయడంలో చిత్తశుద్ధితో కేంద్ర ప్రభుత్వం ఎవరికి ముస్లిం సోదరులు ఆదుకోవాలని అన్నారు . అలాగే పట్టణంలో ఒక ఒక ఇంటిలో రెండు మూడు కుటుంబాలు జీవనాలు సాగిస్తున్నాయి వారికి ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతుంది, ఎస్సీ ఎస్టీ బీసీల వలే ముస్లిమ్స్ కూడా 300 యూనిట్లు విద్యుత్తు ఉచితంగా ఇవ్వాలని వారు కోరారు ఎలాంటి షూరిటీ లేకుండా బ్యాంకు నుండి ప్రతి వ్యాపారస్తునికి రెండు లక్షల వరకు రుణాలు అందించి వారు చేస్తున్న పని ప్రోత్సాహానికి ఆర్థికంగా సహాయం అందించాలని వారు కోరారు .కార్యక్ర మంలో ఇన్ సబ్ జిల్లా నాయకులు ఇస్మాయిల్, మండల నాయకులు ఫిరోజ్, సఫా, చాంద్ భాషా, వీరవల్లి, రఫీ, హుస్సేన్, ఫారుక్, అబ్దుల్లా, మహబూబ్ బాషా, మౌలాలి, మధు, వీరయ్య, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి

**'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో జిల్లా ఎస్.పి  అశోక్ కుమార్**




**కడప క్రైమ్ మేజర్‌న్యూస్:** సమస్త జీవరాశికి, పర్యావరణానికి పెనుముప్పు లా మారిన ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని జిల్లా పోలీస్ కార్యాలయ పరిసరాల లోని ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచానికి సవాలుగా మారిన ప్లాస్టిక్ వాడకం లేకుండా ఇతర పర్యావరణహిత ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని సూచించారు. రేపటి తరానికి ప్లాస్టిక్ రహిత ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో ఉన్న పోలీసులు క్రమశిక్షణతో ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా అందరికి స్ఫూర్తి కలిగిస్తుందని, సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్.పి బి.రమణయ్య ఏ.ఆర్ డి.ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆర్.ఐ లు ఆనంద్, టైటస్, శివరాముడు, శ్రీశైల రెడ్డి, వీరేష్, ఆర్.ఎస్.ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డా.బి ఆర్ అంబేద్కర్ ప్రతిభా గురుకుల పాఠశాల /కళాశాలను ఆకస్మిక తనఖీ

**విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీసిన ఎమ్మెల్సీ - విధులలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరిక. - ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి**



లింగాల మేజర్‌న్యూస్: లింగాల మండలం, ఇప్పట్ల గ్రామంలోని డా.బి ఆర్ అంబేద్కర్ ప్రతిభా గురుకుల పాఠశాల /కళాశాలను ఆకస్మికంగా తనఖీ చేసి, ఉపాధ్యాయుల హాజరు పుస్తకాన్ని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగులు సమయ పాలన పాటించాలని తెలిపారు. అలాగే విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ క్రమంలోనే విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే, స్కూల్ నందు రాజకీయాలు చేస్తే సహించేది లేదు.అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటాము. అందరు ఉపాధ్యాయులు సంగటితంగా ఉండి పాఠశాల నిర్వహించాలి. ఉపాధ్యాయులు విద్యార్థినులకు గుణాత్మకమైన విద్యను బోధించి మెరుగైన ఫలితాలు సాధించేందుకు శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థినులను మన కన్న బిడ్డల్లా చూసుకుని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత గురుకుల పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. విద్యార్థినిల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి, టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీలతో వివరాలు తెలుసుకున్నారు. అలాగే వంటశాలను పరిశీలించి వండిన ఆహారాన్ని, కూరలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనీ. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపి, కూరగాయలను పరిశీలించడం జరిగింది. కుళ్లిపోయిన కూరగాయలు ఉండడంతో వాటిని పరిశీలించి, వెంటనే సంబంధిత సప్లయర్ తో మాట్లాడి తాజా కూరగాయలను సప్లై చేయాలని, మరొకసారి ఇదే పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో బోజన నాణ్యత మరియు వసతులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసు కొన్నారు.గురుకుల పాఠశాలలోని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న భయపడకుండా తమకు తెలియజేయాలని వారికి సూచించారు. పాఠశాలలో ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న వారికి పెండింగ్ లో వున్న జీతాలు చెల్లించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, పి. జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేవి ఒట్టి మాటలే.. అభివృద్ధి లేదు

**బుగ్గవంక జంగిల్ క్లియరెన్స్ లో అవినీతి - వైసీపీ అధికారంలోకి వచ్చాక విచారణ - పీ4 పేరుతో ప్రజల నుంచి బలవంతపు వసూళ్లు - మాజీ డిప్యూటీ సీఎం అంజద్ భాష ధ్వజం**

**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్:** కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, ఆమె భర్త శ్రీనివాసరెడ్డిలు ఒట్టి మాటలు చెప్పి కాలం గడుపుతున్నారని, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని మాజీ డిప్యూటీ సీఎం, వైసీపీ కడప నియోజకవర్గ ఇన్చార్జి అంజాద్ భాష ఆరోపించారు. శనివారం కడప నగర ఈస్ట్ జోన్ విస్తృత స్థాయి సమావేశం, బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం ఐఎంఏ హాల్, మున్సిపల్ గ్రౌండ్ సమీపంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని కడప నగర ఈస్ట్ జోన్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి రామ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్ రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం శ్రీ ఎస్.బి. అంజాద్ భాషా, కడప నగర మేయర్ కే. సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎం.వి. రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంజాద్ భాషా మాట్లాడుతూ.. కడప శాసన సభ్యురాలు మాధవి రెడ్డి, ఆమె భర్త శ్రీనివాసులు రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. వారు మాటలకే పరిమితమై, అభివృద్ధి పనులు మాత్రం శూన్యం.. అంటూ ధ్వజమెత్తారు. బుగ్గవంక జంగిల్ క్లియరెన్స్ లో జరిగిన అవినీతిని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చాక వెలికితీసేందుకు తాము కట్టుబడినట్లు తెలిపారు.అలాగే, వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలనే మళ్లీ తేదీలు మార్చి కొనసాగిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రారంభమైన పనులకు ప్రస్తుతం రిబ్బన్ కటింగ్ చేయడం హాస్యాస్పదమని విమర్శించారు. కడపలో ఎక్కడ చూసినా భూ కబ్జాలు, అవినీతి, మట్టి మాఫియా, ప్రజల మీద దౌర్జన్యాలు కడప నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కడప శాసన సభ్యురాలు చుట్టూ ఉండేవాళ్లంతా భూ కబ్జాలు, అవినీతి చేసే వాళ్లే అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రజల సమస్యలతో సంబంధం లేకుండా, వ్యక్తిగత లాభాలు కోసం పనిచేస్తున్నవారిని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.ఇప్పుడు కడపలో పీ4 పేరుతో ప్రజలపై భారం మోపుతూ, వారి నుంచి డబ్బులు దోచుకునే వ్యవస్థ నడుస్తోందని ఆరోపించారు. ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యతను మరిచి, తప్పుడు హామీలు, ఖాళీ గ్యారంటీలతో వారి ఖర్చులపై దండయ్యే పని చేస్తున్నారని మండిపడ్డారు. "పీ4 అంటే ప్రజల పైన ప్రయోజనాల పేరుతో పై నుంచి పడే పైసలను కొట్టేసే పద్ధతి" అని ధ్వజమెత్తారు.అదే సమయంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ధీమా వ్యక్తం చేస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 50కి 50 స్థానాలు గెలుచుకుంటుందని జోస్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందైనా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మహిళా నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.శద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థినులను మన కన్న బిడ్డల్లా చూసుకుని వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూసే బాధ్యత గురుకుల పాఠశాల యాజమాన్యంపై ఉందన్నారు. విద్యార్థినిల నుంచి ఎటువంటి సమస్యలు వచ్చినా సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలను ఇవ్వాలన్నారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకుంటూ కచ్చితంగా యూనిఫామ్ ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి, టాయిలెట్లు, బాత్రూంలు, చుట్టు పరిసర




ప్రాంతాలు పారిశుధ్య లోపం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆహార పదార్థాల మెనూ పై వంట ఏజెన్సీలతో వివరాలు తెలుసుకున్నారు. అలాగే వంటశాలను పరిశీలించి వండిన ఆహారాన్ని, కూరలను పరిశీలించి, విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలనీ. నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని తెలిపి, కూరగాయలను పరిశీలించడం జరిగింది. కుళ్లిపోయిన కూరగాయలు ఉండడంతో వాటిని పరిశీలించి, వెంటనే సంబంధిత సప్లయర్ తో మాట్లాడి తాజా కూరగాయలను సప్లై చేయాలని, మరొకసారి ఇదే పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో బోజన నాణ్యత మరియు వసతులకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు.గురుకుల పాఠశాలలోని విద్యార్థినిలకు ఎటువంటి సమస్యలున్న భయపడకుండా తమకు తెలియజేయాలని వారికి సూచించారు. పాఠశాలలో ఏజెన్సీ ద్వారా పనిచేస్తున్న వారికి పెండింగ్ లో వున్న జీతాలు చెల్లించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బొజ్జ మైసూరా రెడ్డి, తాళ్ళపల్లి వేంకటేశ్వర రెడ్డి, పి. జ్ఞానేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు బలోపేతం

**రైతులకు మేలు జరిగినప్పుడే మంచి పేరు - ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి - అటహాసంగా లేబాక నాగేశ్వర రెడ్డి ప్రమాణ స్వీకారం..**



వల్లూరు మేజర్‌న్యూస్: సహకార సంఘాలు రైతులకు ఉపయోగపడే విధంగా పాటుపడతామని కమలాపురం శాసనసభ్యుడు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అన్నారు, శనివారం మండల పరిధిలోని వల్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, ఇక్కడికి వచ్చిన తండ్రి తనయులకు మండల టిడిపి అధ్యక్షులు వల్లూరు పిఏసియస్ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానం చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సహకార సంఘం ద్వారా పెద్ద ఎత్తున రుణాలు అందించడం జరుగుతుందన్నారు, తీసుకున్న రుణాలను రైతుల తమ అవసరాలను తీర్చుకొని సకాలంలో చెల్లించి సంఘం అభివృద్ధికి పాటుప డాలన్నారు, వల్లూరు సహకార బ్యాంకును అన్ని విధాల అభివృద్ధి చేస్తామన్నారు, రైతులకు అండగా నిలుస్తామని తెలిపారు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం చైర్మన్ గా ఎన్నికైన లేబాక నాగేశ్వర రెడ్డి రైతులకు అన్ని విధాల మేలు జరిగేలా పాటుప్డాలని సూచించారు, రైతులకు మేలు జరిగినప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని ఇక్కడ స్థానికంగా నీ పేరు నిలుస్తుందని రైతులకు అన్ని విధాలుగా సహకరించాలని అన్నారు, అనంతరం డిసిఒ వెంకటసుబ్బయ్య వల్లూరు పిఏసియస్ చైర్మన్ గా లేబాక నాగేశ్వరరెడ్డి చేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు, డైరెక్టర్లుగా వై శివారెడ్డి, డి నాగేంద్ర ప్రమాణ స్వీకారం చేశారు..

రైతులకు అన్ని విధాలుగా సహకారం : లేబాక నాగేశ్వర రెడ్డి

సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు పెద్ద ఎత్తున రుణాల అందించడం కాకుండా సంఘం అభివృద్ధికి పాటుపడతానని నూతనంగా వల్లూరు పిఏసియస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన లేబాక నాగేశ్వర రెడ్డి అన్నారు, తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవికి ఎంపిక చేసిన కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, రైతుల అవసరాల మేరకు రుణాలు అందిం చడమే కాకుండా సహకార సంఘం ద్వారా ఎరువులను అందిస్తా మన్నారు, శక్తి వంచన లేకుండా సంఘం అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు, నాపైన నమ్మకంతో నాకు ఇచ్చిన పదవిని ఒక బాధ్యతగా రైతులకు మేలు చేసి సంఘం అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు, ఈ కార్యక్రమంలో సహకార సంఘం పరపతి జిల్లా బ్రాంచ్ మేనేజర్ ప్రసన్నలక్ష్మి, సొసైటీ కో- ఆఫీసర్ పుష్పలత దేవి, రామచంద్రయ్య, తహసిల్దార్ శ్రీవాణి, ఎంపీడీవో రఘురాం, మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, ఎల్లప్ప గారి రామచంద్ర రెడ్డి, సుధా మదన్ మోహన్ రెడ్డి, పుత్తా ఈశ్వర్ రెడ్డి, మామిళ్ళ చెన్నారెడ్డి, దర్శ వెంకట సుబ్బరాయుడు, కొప్పల చిట్టిబాబు, కల్లూరి మధుసూదన్ రెడ్డి, ఎర్రమాచు రామసుబ్బారెడ్డి, ఎర్రమాచు భాస్కర్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి, గడికోట సుధాకర్ రెడ్డి, అంబవరం రమణ, ఫైర్ శివారెడ్డి, పుల్లగూర శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య యాదవ్, జయ సుబ్బారెడ్డి, సుధాకర్ రెడ్డి, కోట్లూరు కృష్ణారెడ్డి, హరికృష్ణ యాదవ్, వీర రాఘవరెడ్డి, భాకరాపురం నాగ సుబ్బారెడ్డి, నిమ్మకాయల రమణారెడ్డి, శంకర్ రెడ్డి, దూళి రవి, టీజీపల్లి శివ కేశవరెడ్డి, గురు ప్రసాద్ రెడ్డి, రాఘవరెడ్డి, చంద్రారెడ్డి, రాణాప్రతాప్,మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ శివారెడ్డి, కమలాపురం సొసైటీ చైర్మన్ వాసుదేవ రెడ్డి, వంకదార ఆంజనేయులు (అంజి), తాడిగొట్ల రమణారెడ్డి, ఏపీ మోడల్ స్కూల్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
KADAPA కడప జిల్లా
20 - 07- 2025 ఆదివారం

## వి.ఆర్ కళాశాలలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

### డిఎస్పి. జి.రాజేంద్రప్రసాద్,



**మైదుకూరు మేజర్‌న్యూస్:** మైదుకూరు పట్టణంలోని వీఆర్ కళాశాల నందు శనివారం విద్యార్థిని,విద్యార్థులకు డిఎస్పి జి. రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి వారికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించడం జరిగింది. అలాగే హెల్మెట్ యొక్క ఆవశ్యకతను మరియు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. 18 సంవత్సరములు నిండిన యువత తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలను నడపాలని సూచించారు. అలాగే వాహనం నడిపేటప్పుడు వాహనంకు సంబంధించిన పత్రములు వెంట ఉంచుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి, పోలీస్ సిబ్బంది మరియు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రాముడు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# విత్తన శుద్ధిపై అవగాహన




**చెన్నూరు మేజర్‌న్యూస్:** మండలంలోని బయనపల్లి గ్రామంలో ఆ గ్రామ యూనిట్ సంబందించిన మహిళా రైతులకు ఏపీసీఎన్ఎఫ్ యూనిట్ ఇంచార్జ కె.వెంకటయ్య ఆధ్వర్యంలో శనివారం ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు బీజామృతంతో విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన విత్తన శుద్ధికి కావాల్సిన వాటిని బోర్డు పై వ్రాసి వివరించారు.విత్తన శుద్ధి చేయడం వల్ల రైతులు వేసిన పంటలకు తెగులు రాకుండా ఉంటా యన్నారు. మహిళా రైతులతోనే విత్తన శుద్ధి చేయించారు.విత్తన శుద్ధి చేస్తే కలిగే ఉపయోగాలు వివరించారు.ఐసిఆర్పి ఎన్. సునీత,మహిళా రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జిల్లా సమావేశంలో కలసపాడు ఎమ్మార్పీఎస్ నాయకులు



**కలసపాడు మేజర్‌న్యూస్:** జిల్లా సమీక్ష సమావేశం. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శనివారం కడప జిల్లా మైదుకూరు మండలం ఏవన్ ఫంక్షన్ హాల్ లో సమీక్ష సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా జిల్లా ఎం ఎస్ పి. ఎం ఎస్ పి జాతీయ నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ సమావేశానికి హాజరయ్యారు. వారు మాట్లాడుతూ జిల్లాలు అన్ని నియోజ కవర్గాలలో మండలాలలో గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ ఎక్కడ జరగలేదు అక్కడ తెరవాలని పాత కమిటీని రద్దుచేసి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఎక్కడ నూతన కమిటీ జరగలేదు అక్కడ నూతన కమిటీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 18 తారీఖున మందకృష్ణ మాదిగ జిల్లాకు వస్తున్నారు అని పిలుపునిచ్చారు. నూతన కమిటీలలో యువకులను ముందంజల చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షులు. మానికింది వెంకటేష్. ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కే ఎన్ రాజు. కలసపాడు మండల ఎంఎస్పి అధ్యక్షులు గుడిమే రామ్మోహన్. నూతన కమిటీ ఎన్నుకోబడిన ఎమ్మార్పీఎస్ కలసపాడు మండల అధ్యక్షులు వద్దె పోగు తిమోతి. పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాల అన్ని నియోజకవర్గాల మండల ఇన్చార్జిలో కో ఇన్చార్జిలో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

## సిమెంట్ రోడ్డు పగలకొట్టారని తహసిల్దార్ కు ఫిర్యాదు



**చాపాడు మేజర్‌న్యూస్:** చాపాడు మండలం యస్సి కాలనీలో శనివారం రోడ్డు త్రోవ్వారని యస్సి కాలనీ వాసులు మండల తహసీల్దారుకు పిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అధికారుల అనుమతితో 100 అడుగుల పొడవు, 10అడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మాణం జగిగిందని దానిని నేడు అనంతపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు నందిమండలం మల్లిఖార్జున రెడ్డి, నందిమండలం బాల సుబ్బారెడ్డి మరికొందరు కలిసి శనివారం ఉదయం జేసీబీ సహాయంతో కాలనీలో ఎవ్వరు లేని సమయంలో రోడ్డును తవ్వడం జరిగిందని పిర్యాదులో పేర్కొన్నారు.. ఈ రోడ్డు 4సంవత్సరాముల క్రిందట అన్ని అనుమతులతో వేసిందని, పై వారికి ఎలాంటి సంభంధం లేదని పేర్కొన్నారు.కావున మా కాలనీ వాసులమీద దయవుంచి రోడ్డు పగల గొట్టిన వారి మీద చర్యలు తీసుకోవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో దాదాపు 40కుటుంబాల పురుషులు, మహిళలు పాల్గొన్నారు.

## లింగాల మండలానికి సెంట్రలైజ్డ్ కిచెన్ స్థల పరిశీలన



**లింగాల మేజర్‌న్యూస్:** లింగాల మండలంలో శనివారం మధ్యాహ్నం లింగాలలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో డి ర్ డి ఏ,ప్రాజెక్టు డైరెక్టర్ జి. రాజ్యలక్ష్మి మరియు సీవీపీసీ( పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి కమిటీ ) స్పెషలాఫీసర్ మన మండలాన్ని సందర్శించి మండలానికి రాబోయే సెంట్రలైజ్డ్ కిచెన్ (ఎం డి ఎం) స్థల పరిశీలన చేసి విధివిధానాలను నిర్ణయించడానికి రావడం జరిగిందన్నారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేయవలెనని సూచనప్రాయంగా తెలియజేశారు.ఇది త్వరలోనే కార్యరూపం దాల్చి కడప జిల్లా అంతా పైలెట్ ప్రాజెక్టుగా, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఇప్పటికే జిల్లాలో జమ్మలమడుగులో రెండు, కడప మరియు చింతకొమ్మదిన్నెలలో అమలు కాబోతుందని ఆమె వారికి తెలియజేశారు.

## స్వచ్ఛతకు ప్రతి ఒక్కరు సహకరించాలి



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్:** పోరుమామిళ్ల: పంచాయతీ లో స్వచ్ఛతకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓబులేష్ పేర్కొన్నారు. శనివారం పంచాయతీలోని ట్రేడ్ లైసెన్స్ దారులకు స్వచ్ఛత విషయమై నోటీసులు జారీ చేశారు. ప్రతి ఒక్కరు తమ దుకాణాల పరిధిలో వచ్చే చెత్త అట్టపెట్టెలు ఇతర వ్యర్థాలను పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు అందించాలని వారు సూచించారు. పంచాయతీ పరిధిలోని వ్యాపారులందరూ ట్రేడ్ లైసెన్స్ ఫీజులను చెల్లించి తమ లైసెన్సులను రెన్యువల్ చేయించుకోవాలని కోరారు. రెన్యువల్ చేయించుకొని వారిపై పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. వరికుంట్ల బస్టాండ్ నుంచి మసీదు వరకు ఉన్న దుకాణదారులకు పంచాయతీరాజ్ సిబ్బందితో కలిసి వారి నోటీసులు అందజేసి పారిశుద్ధ్య విషయమై తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రాధాకృష్ణ, వెంకటరామిరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అంతకుమునుపు స్వచ్ఛందర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పోరుమామిళ్ల పంచాయతీలోని నాలుగు సచివాలయాల ప్రతి సిబ్బంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు.

## ప్లాస్టిక్ ని వదిలి పెడదాం పర్యావరణాన్ని కాపడదాం

### – ఎస్ఐ వినోద్ కుమార్




**దువ్వూరు, మేజర్‌న్యూస్:** దుఖానదారులు, వినియోగదారులు, అందరం కలిసి ప్లాస్టిక్ వాడకాన్ని వదలి పర్యావరణాన్ని కాపడుకుందాం అనిదువ్వూరు ఎస్ఐ వినోద్ కుమార్ తేలిపారు. శనివారం ఎస్ ఐ వినోద్ కుమార్ తన సిబ్బంది తో కలిసి దువ్వూరు మండల కేంద్రంలోని దుఖానాలను తనిఖీ లు చేసి సింగిల్ యూస్ ప్లాస్టిక్ కవర్లను వాడకుడదని అవి కుల్లకుండా పర్యావరణం పై ప్రభావం చూపుతుందని తెలిపారు.ఇకపై ఎవరైన అలా వాడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని దుకాణాల యజమానులను హెచ్చరించారు. దుకాణాలకు వచ్చేవినియోగదారులను ఇంటి వద్ద నుంచి బ్యాగులు తెచ్చుకోమని సలహాలు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# పార్లమెంట్ సమావేశాల కోసం ఢిల్లీ పయనమైన ఎంపీ అవినాష్ రెడ్డి



**పులివెందుల మేజర్‌న్యూస్:** జులై 21 సోమవారం నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ శీతాకాల సమా వేశాల కోసం జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఢిల్లీ ప్రయాణమయ్యారు. పహల్గాం ఉగ్రదాడి మరియు సింధూర్ ఆపరేషన్ అనంతరం నిర్వహి స్తున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ప్రాధాన్యం సంతరించుకున్న వివిధ బిల్లులు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో వివిధ అంశాలపై వాడి వేడిగా చర్చలు సాగనున్న నేపథ్యంలో తమ గళం వినిపించేందుకు ప్రతిపక్ష పార్టీలు సమాయత్తమవుతుండగా ప్రత్యేక ప్రణాళికలతో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పార్లమెంటులో వినిపించేందుకు అవినాష్ రెడ్డి తన వంతు పాత్ర పోషించేందుకు ప్రణాళికలతో ఢిల్లీ బయలుదేరారు.

# ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకండి పర్యావరణాన్ని కాపాడుదాం.!

### డాక్టర్,జి. రాజేష్ కుమార్



**బద్వేల్ రూరల్ మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ వస్తువులకు స్వస్తి పలకండి పర్యావరణాన్ని కాపాడుదాం అని డాక్టర్,జి. రాజేష్ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రైమ్ హెల్త్ సెంటర్ తొట్టిగారిపల్లిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె ఆస్పత్రిలో ఆవరణ నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి రాజేష్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడటం వలన భూమి, నీరు, సముద్రము మరియు వాయు కాలుష్యాలకు గురి అవుతున్నాయని తెలిపారు. నీటిలోని జలచరాలు ప్లాస్టిక్ వ్యర్థాలు మింగడం వలన మరణానికి గురి అవుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వలన హానికరమైన వాయువులు విడుదల అవుతున్నాయని, ప్లాస్టిక్ వ్యర్థాలు ఆహారంలో కలిసిపోవడం వలన విషపూరితమైన రసాయనాలు వెలువడి మనుషులకు చేరి ఆరోగ్య సమస్యలను కలిగిస్తాయి మరియు పర్యావరణ వ్యవస్థ దెబ్బ తింటుంది. జీవవైవిధ్యము తగ్గుతుంది. ప్లాస్టిక్ ని సృష్టించడం, రీసైక్లింగ్ చేయడము రెండు విషపూరిత వాయువులు అని పేర్కొనడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పరిసరాలు అంతయు శుభ్రపరచడం జరిగినది, తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ప్లాస్టిక్ వాడటం వలన కలిగే దుష్పరిమానాల గురించి ప్రజలందరికీ అవగాహన కల్పిస్తామని, ప్లాస్టిక్ వాడటం మానివేస్తామని, స్వచ్ఛ ఆంధ్ర-ఆరోగ్య ఆంధ్ర దిశగా ముందడుగు వేస్తామని ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమములో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ కె వెంకటమ్మ ఏఎన్ఎం లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# మళ్లీ రిలే నిరాహార దీక్షలను చేపడతాం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** పాత కడప దళితుల భూమి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఐక్యంగా పోరాడుతామన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నాయకులు. పాత కడప దళితులకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తామన్నారు. భూమి కోసం వారు నిర్వహించే కార్యక్రమలలో ప్రత్యక్షంగా పాల్గొని వారికి న్యాయం జరిగేంతవరకు కలసి పోరాడుతామని, అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. శనివారం ప్రెస్ క్లబ్ నందు పాత కడప దళితులకు జరిగిన అన్యాయంపై కలసి పోరాడుదాం రండి. అనే నినాదంతో రౌండ్ టేబుల్ కార్యక్రమం, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో, మడగలం ప్రసాద్, అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన అఖిలపక్ష నాయకులు, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ సిటీ ప్రెసిడెంట్ గౌస్ పీర్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి బందెల ఓబయ్య, ఏపీ ముస్లిం ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి జహీర్ మౌలానా, ఆర్‌ఎస్‌ఎఫ్ నాయకులు డిఎం ఓబులేసు, ఎస్ డి పి ఐ రాష్ట్ర కార్యదర్శి తాహిర్,ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి, ఆమ్ ఆద్మీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మక్బుల్ భాషలు మాట్లాడుతూ దళితులు అంటేనే వెనుకబడిన వారిని, వారికి డబ్బు పలుకుబడి అధికారం అవేవీ ఉండవని దళితుల భూములను ఆక్రమించేస్తే అడిగేవాడే ఉండరనే ఆలోచనతో, పాత కడపకు చెందిన దళితుల భూములను దౌర్జన్యంగా ఆక్రమించుకుని అనుభవిస్తున్నారని, దళితుల పక్షాన అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారని, పార్టీలకు మతాలకు అతీతంగా ఐక్యంగా దళితులకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఉధృత స్థాయిలో నిర్వహిస్తామని వారు తెలిపారు. రానున్న వారం రోజుల్లో భూ సమస్యను జిల్లా కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని, ఇక్కడ పరిష్కారం కాకపోతే! కలిసొచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలను కలుపుకొని విజయవాడలోని రాష్ట్ర ప్రజా ప్రతినిధులకు, రాష్ట్రస్థాయి అధికారులకు వినతి పత్రాలు అందిస్తామని దానికి స్పందన రాకపోతే ఇక్కడే ఆందోళనలో చేపడతామని, అప్పటికే మా సమస్య పరిష్కరించకపోతే నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టి మా భూమిని మేము సొంతం చేసుకుంటామని వారు తెలిపారు. ప్రభుత్వం దళితులకు కు కేటాయించిన భూమి వారికీ దక్కేంత వరకు ఈ పోరాటం ఉధృతం చేస్తామని, పాలక ప్రభుత్వాలు అధికారులు న్యాయం చేయకపోతే! మా భూములలో మేము వ్యవసాయం చేసుకుంటామని, ఆనాడు ఏమి జరిగినా దానికి ప్రభుత్వము, అధికారులే బాధ్యత వహిస్తారని మా భూమి మాకు దక్కేంతవరకు పోరాటం కొనసాగుతుందని వారు తెలియజేశారు.

## జాబ్ సీకర్స్ కాదు జాబ్ ప్రొవైడర్స్ తయారవ్వాలి

**వినూత్న ఆలోచన శైలి, నైపుణ్యత గలయువత దేశానికి అవసరం**
**వై.వి.యు, వి.సి. ఆచార్య అల్లం శ్రీనివాసరావు**



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్: సమాజంలోని సమస్యలు పరిష్కరించే వినూత్న ఆలోచన శైలిని విద్యార్థులు అందుకునేలా కళాశాలలో తయారు కావాలని ఆ దిశగా మనందరం ప్రయత్నిద్దాం అంటూ యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆకాంక్షించారు. డిగ్రీ, బి.ఎడ్., బి.పి.ఎడ్.లా విద్యా సంస్థలకు అఫిలియేషన్ ప్రాసెస్ మొదలు పెట్టె ముందు ఆయా విద్యా సంస్థల యజమానులు, ప్రధానాచార్యులతో శనివారం సాయంత్రం విశ్వవిద్యాలయంలోని శ్రీ అన్నమాచార్య సేనెట్ హాల్లో ఉప కులపతి సమావేశమయ్యారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం ద్వారా ఇష్టమైన కోర్సుని ఎంపిక చేసే అవకాశాలు ఉన్న నేటి తరుణంలో విద్యార్థులకు వెంటనే ఉపాధి అవకాశాలు లభించేవాటిని డిగ్రీలో అందుబాటులోకి తేవాలన్నారు.

## బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని వైఎస్సార్సీపీ పార్టీ విస్తృత సమావేశం





**బద్వేల్, మేజర్‌న్యూస్ :** బద్వేలు పట్టణంలోని వెంకటేశ్వర కల్యాణ మండపంలో శనివారం బద్వేలు మున్సిపాలిటీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. నియోజకవర్గం ఇన్చార్జి మరియు ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే సుధమ్మ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి పాల్గొని అనంతరం దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారుఅనంతరం నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి గారు , ఎమ్మెల్యే సుధమ్మ గారు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గార్లు మాట్లాడుతూలి చంద్ర బాబు నాయుడు గారి మానిఫెస్టో (రీ కాల్ మానిఫెస్టో)గుర్తు చేస్తూప్రస్తుత చంద్రబాబు ప్రభుత్వానికి ప్రజలు ప్రశ్నలు అడగాల్సిన సమయం వచ్చేసింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయో స్వయంగా ప్రజల ముందుకు వచ్చి సమాధానం చెప్పాల్సిన అవసరం టీడీపీ నేతలకు ఉంది.ఒకవైపు "తల్లికి వందనం", ఉచిత గ్యాస్ వంటి హామీలు ఇప్పటికీ పూర్తి స్థాయిలో అమలుకాకపోగా, మరోవైపు ప్రతి రైతుకు రూ.20,000 చొప్పున ఇవ్వాలన్న హామీ వాయిదాల మీదే ఉంది. రెండో సంవత్సరం ప్రారంభమయినా, ఖరీఫ్ సీజన్ నడుస్తున్నా ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్ర నిరాశలోఉన్నారు.నిరుద్యోగ భృతి, ఉద్యోగ నియామకాలు, ఇతర ప్రధాన హామీలపై కూడా చంద్రబాబు ప్రభుత్వంనిశ్శబ్దంగాఉంది.పోలీసుల్లేకుండా గ్రామాల్లోకి వెళ్తే ప్రజలే చంద్రబాబు పాలనపై అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు.వైఎస్ జగన్ పాలనలో మాత్రంవర్గాలకతీతంగా సంక్షేమ పథకాలను అంకితభావంతో అమలు చేశారు. కరోనా వంటి సంక్షోభ సమయంలోనూ ఒక్క హామీకి వెనుకడుగు వేయకుండా, నిబద్ధతతో రాష్ట్రాన్ని ముందుకు నడిపించారు. చంద్రబాబు మాత్రం ఎన్నికల సమయంలో 18%-%50 ఏళ్ల మహిళలకు నెలకు రూ.1,500 ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక ఆ హామీ గుర్తుండి కూడా లేదు. 'దీపం' పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తామని చెప్పారు %-% కానీ ఇప్పుడు సగం మందికైనానిధులుఅందనిపరిస్థితి.పింఛన్ల విషయంలో కూడా ఇదే పరిస్థితి. వైఎస్సార్‌సీపీ హయాంలో అమలైన పథకాలకన్నా కొత్తగా ఒక్క పింఛన్ అయినా మంజూరు చేశారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తల్లికి వందనం పథకం కూడా వైఎస్సార్‌సీపీ చేపట్టిన వెన్నుపోటు నిరసనల తర్వాతే గట్టి ఒత్తిడిలో అమలు అయ్యింది.ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా 87 లక్షల మంది విద్యార్థులకు రూ.13,500 కోట్లు అవసరమైతే, కేవలం రూ.8,000 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఎన్నికల ముందు "బాండ్లు పంచుతాం" అంటూ హామీలు ఇచ్చిన టీడీపీ నేతలు, ఇప్పుడు ఆ హామీలను విస్మరించారు. "హామీలను అమలు చేయకపోతే కాలర్ పట్టుకోవాలి" అన్నది లోకేశ్ మాటే %-% ఇప్పుడు అదే కాలర్ పట్టే సమయం ప్రజలదని స్పష్టంగా వినిపిస్తోంది.ప్రతి కార్యకర్త చంద్రబాబు మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. టీడీపీ ప్రచారం చేస్తున్న 'సూపర్ సిక్స్' హామీలు ఏవీ పూర్తిగా అమలుకాలేదనే వాస్తవాన్ని ప్రజల ముందుంచాలి. ప్రతి ఇంటికీ ఏ పథకం చేరింది? ఏది చేరలేదనే దానిపై ప్రజా చర్చకు సిద్ధమని వైసిపి నేతలు ప్రకటిస్తున్నారు.చంద్రబాబు ఇచ్చిన 143 హామీల్లో ఒక్కదైనా పూర్తిగా నెరవేరిందా? అనే ప్రశ్నను ప్రజలు నేరుగా అడుగుతున్నారు. అధికారాన్ని దక్కించుకోవాలన్న ఆసక్తితో అబద్ధాలు, హామీలు, మోసాలనే నమ్ముకుని తిరుగుతున్నారని ప్రజల్లో విమర్శలు వస్తున్నాయి. పై స్థాయిలో చంద్రబాబు-లోకేశ్ లా దోపిడీ చేస్తే, క్రింద స్థాయిలో ఎమ్మెల్యేలు అదే దారి తీస్తున్నారనిఆరోపణలువెల్లువెత్తుతున్నాయి.మా పార్టీ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టినా ఎవ్వరూ భయపడే ప్రసక్తే లేదు. హామీలను అమలు చేయనపుడు ప్రజలే ప్రభుత్వ మెడలు వంచే రోజులు దగ్గరలో ఉన్నాయి. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ, "టీడీపీకి ఓటు వేయకపోతే పథకాలు రవు" అనే బెదిరింపుతో ప్రజలను మోసం చేసే ప్రయత్నాలుజరుగుతున్నాయి.చంద్రబాబు సూపర్ సిక్స్ పేరుతో ఎన్నో హామీలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చాక వాటి గురించి మాట్లాడడం కూడా మానేశారు. తూతూ మంత్రంగా తల్లికి వందనం పథకం అమలు చేసి, చాలామంది అర్హులకు దానిని వర్తింపజేయలేదు. వైఎస్సార్‌సీపీ హయాంలో 81 లక్షల మంది విద్యార్థులకు అమ్మ ఒడి వర్తించగా, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని కేవలం 51 లక్షల మందికి మాత్రమే వర్తింపజేసింది. మిగతా 30 లక్షల మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది.ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి వంటి ఎన్నో హామీలు కేవలం మాటలకే పరిమితమయ్యాయి. ఈ మోసాలను ప్రజలకు వివరిస్తూ ఇంటింటికీ వెళ్లాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపు ఇస్తున్నారు.జగన్ హయాంలో ఖరీఫ్‌కు ముందే రైతు భరోసా కింద ఆర్థిక సాయం అందించేవారు. చంద్రబాబు ఆ పథకం పేరును మారుస్తూ – 'అన్నదాత సుఖీభవ'గా మార్చినప్పటికీ 14 నెలలు గడుస్తున్నా ఒక్క పైసా కూడా రైతులకు అందలేదు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించలేకపోయారు. రైతులు, విద్యార్థులు, తల్లులు %-% అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పార్టీ మండల అధ్యక్షుడు సుందర రామిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ,రాష్ట్ర మరియు జిల్లా అనుబంధ విభాగాల నాయకులు బంగారు శీనుయ్యా, యద్దారెడ్డి, తోట నాగేశ్వరరావు, రమేష్ బాబు, అల్లా బకాష్, మాజీ మార్కెట్ యాడ్ చైర్మన్ పుత్తా శ్రీరాములు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ సుబ్బారెడ్డి, పార్టీ కౌన్సిలర్లు, పలు ప్రజాప్రతినిధులు, వివిధ హొదాలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవముగాముగిసిన నరసింహస్వామి ఆషాడ మాస పూజా కార్యక్రమం..!



**బద్వేల్ మేజర్‌న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామం లో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీ నరసిం హస్వామి దేవస్థానం నందు ఆషాడ మాసం ప్రారంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా వల్లెల వార పల్లి గ్రామంలో వెలసి యున్న స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వైభవంగా పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించారు, అభిషేకం అనంతరం నరసింహ స్వామి అమ్మ వారి దేవతామూర్తులకు ప్రత్యేక అలంకరణ విభూది గంధముతో నిజరూప దర్శనంలో స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, తదుపరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 26వ తేది నుంచి శ్రావణమాసం మొదటి శనివారం ప్రారంభం అవుతుంది, శ్రావణమాసంలో స్వామివారికి శేషాభిషేకాలు పూజా కార్యక్రమంలోని శ్రావణమాసంలో స్వామివారి అభిషేకం,పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి దాంపత్య సమస్యలు, సంతాన సమస్యలు తొలగిపోయి అనుకున్న పనులు సకాలంలో నెరవేరుతాయి కావున భక్తులందరూ శ్రావణమాసంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభిషేకం,పూజ కార్యక్రమం లో పాల్గొని స్వామి వారి సంపూర్ణ ఆశీర్వచనం స్వామి వారి వస్త్రం స్వీకరించవలసినదిగా స్వామివారు తెలియజేశారు, తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది,ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్..!



**బద్వేల్,మేజర్‌న్యూస్:** బద్వేల్ పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు మాజీ కూడా చైర్మన్ సంఘసాని గురు మోహన్‌ని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం ప్రకటించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపిపార్టీకి చేసిన సేవలను గుర్తించి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకటించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గత వైయ స్సార్సిపి ప్రభుత్వంలో కుడా చైర్మన్ పదవిలో నియమించారని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త వైఎస్ఆర్సిపి పార్టీ పురోగతి కోసం కష్టపడ్డారన్నారు.అదేవిధంగా రాష్ట్రస్థాయిలో పార్టీ కార్య( కమాలలో పాల్గొని పార్టీ పరంగా కష్టపడి పని చేస్తానన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తల సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి వారి సమ స్యలు పరిష్కరించేందుకు అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించేందుకు కృషి చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్ రెడ్డి, కడప మేయర్ సురేష్‌బాబు, ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధా సీనియర్ వైసీ పీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సింగసాని గురుమోహ న్‌ను జిల్లా కార్యదర్శిగా నియమించడం పట్ల వైయస్సార్సిపిపార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనకు అభినందనలు తెలిపారు.